తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
03 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

## క్షయ, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

- క్షయ లక్షణాలను గుర్తించి, అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలి
- హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు, సంకోచం వద్దు
- అధిక ప్రమాద వర్గాలను గుర్తించి పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించాలి
- జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొని సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు, వ్యాధి లక్షణాల గుర్తింపు, పరీక్షలు, చికిత్స తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ క్షయ నిర్మూలన లక్ష్యంగా ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్షయ వ్యాధి ప్రధాన లక్షణాలు, వాటిని గుర్తించే విధానం, అవసరమైన పరీక్షలు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి అందించే చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సకాలంలో గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా హెచ్ఐవీ పరంగా అధిక ప్రమాదం ఉన్న జిల్లాగా ఉన్నందున హెచ్ఐవీ నివారణ, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడంలో ఎవరూ సిగ్గుపడాల్సిన అవసరం లేదని, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించి సకాలంలో వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.మత్తు పదార్థాలను ఇంజెక్షన్ ద్వారా తీసుకునే సమయంలో ఒకే సూది, సిరంజిని పలువురు ఉపయోగించే వారు, ఒకేసారి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్వాములతో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నవారు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధిక ప్రమాద వర్గాలను గుర్తించి వారికి గోప్యతతో పరీక్షలు,

మిగతా 11లో



## ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్- 2026 పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్లకు నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, విచారణల పురోగతికి సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని విక్టర్ తెలిపారు. అదే సమయంలో అర్హత లేని, మరణించిన లేదా ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 5, 6 మరియు 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత లేని లేదా మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటరు పేరు, చిరునామా తదితర వివరాల సవరణకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ప్రొ. డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో బీఆర్ఎస్ వినూత్న నిరసన

**- కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన ర్యాలీ**



**వేములవాడ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** వేములవాడలో 420 అడుగుల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహా రావు ఆధ్వర్యంలో వినూత్న నిరసన ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన కేవలం వైఫల్యాలు, మోసాలతోనే నిండిపోయిందని ఆరోపిస్తూ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోరుట్ల బస్ స్టాండ్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని 420 అడుగుల ఫ్లెక్సీతో నిరసన ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కోరుట్ల బస్టాండ్ చౌరస్తా పరిసరాలను హోరెత్తించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , కౌన్సిలర్లతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో ఘనంగా వై.ఎస్.ఆర్ వర్ధంతి

**○సంక్షేమానికి చిరునామా వై.ఎస్.ఆర్ ○ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం హాజరై, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులతో కలిసి వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచారని, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి ప్రతి రంగంలోనూ చెరగని ముద్ర వేశారన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, 108, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఆయన హయాంలోనే ప్రవేశపెట్టారని, దేశంలో సంక్షేమం అంటే గుర్తుకొచ్చే ఏకైక పేరు వై.ఎస్.ఆర్ అని కొనియాడారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో వై.ఎస్.ఆర్ పాత్ర మరువలేనిదని, ఆనాడు ఆయన నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల వల్లే నేడు జిల్లాలో వ్యవసాయం సుభిక్షంగా ఉందని, శాతవాహన యూనివర్సిటీ తో పాటు కొండగట్టు, మంథనిలో జెఎన్ టియూ, కోరుట్లలో వెటర్నరీ యూనివర్సిటీ వంటివి ఆయన హయాంలోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. 2009లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడం చాలా బాధాకరమని, వై.ఎస్.ఆర్ ఆశయం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఉండేదని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆ ఆశయాన్ని నెరవేర్చి ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, బానోతు శ్రావణ్ నాయక్, వరాల నర్సింగం, పర్వత మల్లేశం, అన్నమనేని నర్సింగారావు, వెన్న రజిత రెడ్డి, అహమ్మద్ అలీ, విక్టర్, వంగల విద్యాసాగర్, కుంభాల రాజకుమార్, మాదాసు శ్రీనివాస్, గంగుల దిలీప్, మూల కృష్ణారెడ్డి, కర్రె పావని, ఫజల్, హాజీ, వసీం,ఇమ్రాన్ గని, సుంకే రాజు, దాసరి సందీప్, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, మల్లారెడ్డి, ఫహద్, స్వప్న శ్రీ, మాలోతు మహాలక్ష్మి, పెంట శేఖర్, రాచర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేయడం



ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో( జనం సాక్షి)ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత భాగంగా గన్నారం గ్రామంలో భూమి పూజ చేయడం జరిగింది ఇందులో ఎంపీడీవో అనంతరావు సెక్రటరీ శ్వేత సర్పంచ్ సుజాత శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కృతజ్ఞతలు చేశారు మరిన్ని ఇందిరమ్మిన్లు విడుదలవారీగా సాంక్షన్ చేయాలని గ్రామానికి ప్రాధాన్యత కలిగించాలని సర్పంచ్ కోరారు మరియు గన్నారం పిహెచ్చి సెంటర్లో జిపి నిధుల తో బోరు వేయించడం జరిగిందని పత్రికాముఖంగా వెల్లడించారు కాంగ్రెస్ ప్రెసిడెంట్ బద్దం రెడ్డి రాజా గౌడ్ ఇందులో వార్డ్ మెంబర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సవాలకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి) రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో విద్యుత్ తీగల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని బీజేపీ కౌన్సిలర్ల బృందం విద్యుత్ శాఖ అధికారులను కోరింది. ఈ మేరకు కామారెడ్డి డివిజన్ విద్యుత్ కార్యాలయంలో డివిజన్ ఇంజనీర్ నందకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గల్లీలు, ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు విద్యుత్ తీగలు అడ్డంకిగా మారకుండా అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల ఎత్తును పెంచాలని కోరారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో కూడా విద్యుత్ తీగలు వాహనాలు, విగ్రహాలకు తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు మండపాల ప్రాంతాలను ముందుగానే పరిశీలించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడుకుందాం



సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)ప్రతి ఒక్కరు మొక్కలను పెంచుకోవాలని, ఆహ్లాదం, వాతావరణాన్ని పెంపొందించుకోవచ్చని కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక 6వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని సూచించారు. మొక్కల వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని, కాలుష్యం బారిన పడకుండా, సురక్షితమైన ఆక్సిజన్ ను మొక్కలు అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూడం శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర భాస్కర్, (బాబి) మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్




నిజాంసాగర్సెప్టెంబర్ సెప్టెంబర్ 2 ,జనం సాక్షి :పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుధవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, పేదలకు మెరుగైన వైద్య సేవలు, విద్య, సామాజిక భద్రత వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకొచ్చాయని పేర్కొన్నారు.రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



చొప్పదండి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సైబర్ క్రైమ్ ఎస్ఐ చొప్పదండి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో సైనిక్ స్కూల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రస్తుత కాలంలో పెరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, ఫ్రాడ్ మోసాలు, ఫిషింగ్ లింకులు, ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు, బ్యాంకింగ్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు .విద్యార్థులు తమ , పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరికీ తెలియజేయరాదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకో వద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అవసరమైతే ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన దేవదాయ శాఖ కమిషనర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సీఎం ఓఎస్డి శ్రీనివాసులు బుధవారం వేములవాడకు చేరుకున్నారు. వారు శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధం ఆలయం శ్రీ భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కమిషనర్ ఆలయంలోకి రాగానే అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, విప్, ఆలయ డిఈవో స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి రావడం జరిగిందన్నారు. ఇప్పటికే రూ 11 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో సిఎం రేవంత్ రెడ్డి మరో రూ 111 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారని చెప్పారు. సిఎం ఆమోదించిన రూ 111 కోట్లలో ఇప్పటికే రూ 99 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. మంజూరైన నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వీటీడీఏ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్‌తో కలిసి ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి సమీక్ష నిర్వహించిన అనంతరం టెండర్ ప్రక్రియ చేపడతామని కమిషనర్ తెలిపారు. రాజన్న ఆలయానికి భక్తులు ఆరోగ్యవంతమైన నిజ కోడెలను మాత్రమే తీసుకురావాలని, అనారోగ్యంతో ఉన్న కోడెలను తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకోవద్దని భక్తులకు సూచించారు. గతంలో అనారోగ్యంతో ఉన్న కోడెల విషయంలో ఇబ్బందులు ఎదురైన క్రమంలో వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోడెలను పూర్తి పర్యవేక్షణలో సంరక్షిస్తూ భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. లడ్డూ ప్రసాదంలో నాణ్యత లోపించిందన్న అంశంపై విచారణ జరపాలని ఆలయ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. రాజన్న ఆలయానికి అన్ని వర్గాల ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆలయంలో జరిగే అంశాలపై మీడియాపై ఎలాంటి నియంత్రణ ఉండదని దేవాదాయ శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వేములవాడ రాజన్న ఆలయానికి తగిన గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

# ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి చర్యలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమం లో ఆయన పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా విన్నారు.ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సమస్యలను షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను ఆయన ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానమని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, వృద్ధులు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్, డాక్టర్ బాలు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపించారు.గత ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరా లు గడుస్తున్నా ఫీజు బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో విద్యార్థుల తో పాటు ప్రైవేట్ కళాశాలల యాజమా న్యాలు, అక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు .ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, నియోజకవర్గ కేంద్రాల్లోని డిగ్రీ కళాశాలల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లిస్తుందన్న నమ్మకంతో విద్యార్థులకు విద్యను అందించిన కళాశాలలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుని అప్పుల ఊబిలోకి వెళ్తున్నాయని పేర్కొన్నారు. కొన్ని కళాశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న పూర్తి ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల ప్రయోజనాల కోసం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతే రాజిరెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ంవజూ02 జనం సాక్షి** :నిజామాబాదు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి , నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతు డాక్టర్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా పనిచేసి ప్రజల మన్ననలు పొంది, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆయన్ను ఎప్పటికి మరచిపోలే రని అయన చేసిన అభివృద్ధి ఫలాలు ప్రజల మనస్సులో చిర స్థాయిలో ఉంటాయన్నారు.నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకర మన్నారు.కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి రాగానే మొదటగా రైతులకు 1200 కోట్లతో 24గంటల ఉచిత విద్యుత్ పైలుపై సంతకం చేసారని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో కార్పొరేట్ హాస్పిటల్లో కూడా ఉచిత వైద్యం కొరకు 2 లక్షల పరిమితితో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డి దే అని, నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత విద్య చదివేందుకు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రవేశ పెట్టారని, 108,104 పథకాలను రాజశేఖరరెడ్డి తీసుకువచ్చారని గుర్తు చేసారు .నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతు 2003లో ప్రజా ప్రస్థానం అనే పేరుతో పాదయాత్ర చేసి ప్రతి పేదవాళ్లను కలిసి వారి సమస్యలను తెల్సుకొని ఆయన 2004లో ముఖ్యమంత్రి కాగానే ఆ పేదల సమస్యలను తీర్చడం, అలాగే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి పేద ప్రజల్లో అనందాన్ని నింపిన ఘనత స్వర్గీయరాజశేఖరరెడ్డి దని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్,జిల్లా హా అధ్యక్షులు యాదగిరి,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఫిషరీస్ అధ్యక్షులు శ్రీనివాస్ ,కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్,లవంగ ప్రమోద్, కుద్దుస్, బంటు బలరాం,నరేంద్ర సింగ్,కౌడపు రఘు, లింభాద్రి సుభాష్,రాజ్ గగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి జెడ్పీహెచ్ఎస్ లో ఎన్టీపీసీ సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్లు క్రీడా దుస్తులు పంపిణీ



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 02, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్టీపీసీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ చేతుల మీదుగా సైకిళ్లు, క్రీడా దుస్తులు, పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని విద్యార్థుల అభివృద్ధికి ఎన్టిపిసి సంస్థ ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టిపిసి వారు అందించిన సైకిళ్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనితా సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్యవార్డు సభ్యులు వేముల సత్యనారాయణ, ఉద్దమారి పద్మ, ఇరుగురాల రాజు, బొల్లంపల్లి సంతోష్ కుమార్, ఇరుగురాల రమేష్, సొప్పరి సంతోష్ కుమార్, పులి ప్రవళిక, లక్ష్మణ్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధితులకు కొండంత అండగా సీఎంఆర్ఎఫ్



బోయిన్ పల్లి సెప్టెంబర్ 02 (జనం సాక్షి)అనారోగ్యం, వైద్య చికిత్స వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినిపల్లి మండలనికి సంబంధించి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.6,97,500 విలువైన చెక్కులను గంగాధరలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు వారి అవసరాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సాయం మంజూరైందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.సాయం అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, ఏఎంసీ ఛైర్మన్ ఎల్లేష్ యాదవ్, పీఏసీఎస్ ఛైర్మన్ దుర్గా రెడ్డి, రమణ రెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, నాయకులు మాడిశెట్టి మునీందర్, తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పులి లక్ష్మీపతి గౌడ్, సుదర్శన్, దేవయ్య, అంజయ్య, ఉపేందర్, చంద్రయ్య, రజనీకాంత్, ప్రవీణ్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షపాతిగా వెయ్యి రోజుల ప్రజా పాలన



సైదాపూర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి) ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ, సంక్షేమాన్ని విస్తరిస్తూ, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, రైతు భరోసా లాంటి అనేక పథకాలతో పేదల పక్షపాతిగా వెయ్యి రోజుల పాలన సాగిందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని , అప్పులపాలు చేసిందని అలాగే అప్పులు కట్టుకుంటూ వడ్డీలు కడుతూనే అభివృద్ధి చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ సొసైటీ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి మండలంలోని గ్రామాల సర్పంచులు, అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



సైదాపూర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి) సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి మహానేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి అలాగే 108,104 పథకాలను రాజశేఖరరెడ్డి తీసుకువచ్చారని గుర్తు చేసారు ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ సేవా దృక్పథం, రైతులు, విద్యార్థులు, నిరుపేదల సంక్షేమం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడం వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్, దొంత సుధాకర్ సొసైటీ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ మండలంలోని గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వ మిల్లు పై సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 జనం సాక్షి అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచిన మిల్లు పై సివిల్ సప్లై అధికారులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. పక్క సమాచారం మేరకు నవీపేట మండలం అనంతగిరి శివారులో గల ఎస్ ఆర్ ఎం ట్రేడర్ పై హైదరాబాద్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు, నవీపేట పోలీసులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఆర్ఎం ట్రేడర్స్ లో 523 క్వింటాళ్ల అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ పవన్ కుమార్ తెలిపారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం, చించోలి గ్రామంలోని అన్నపూర్ణ ట్రేడర్స్ నుంచి అక్రమంగా అనంతగిరి లోని ఎస్ ఆర్ ఎం ట్రేడర్స్ లోకి పిడిఎస్ బియ్యాని సరఫరా చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ దాడిలో 523 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీన పరుచుకుని, ఒక డీసీఎం వాహనాన్ని సీజ్ చేశారు. ఎస్ ఆర్ ఎం ట్రేడర్స్ యజమాని శివప్రసాద్, అన్నపూర్ణ మిల్లు యజమాని హరికృష్ణ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ ఆర్ ఎం ట్రేడర్స్ లో పిడిఎస్ అక్రమ బియ్యం రవాణా పై ఇప్పటివరకు మూడు కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. మరో మారు ఇలాంటి చర్యలకు పాల్పడితే పిడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.. ఈ దాడిలో టాస్క్ డి.ఎస్.పి శేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రావు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రవి రాథోడ్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు దక్కిన అరుదైన గౌరవం




ఇల్లంతకుంట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి, వారిని గౌరవించడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఒరుగంటి ఆనంద్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ మోహన్ రావు, ఉప సర్పంచ్ భూమిరెడ్డి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. సీనియర్ ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బట్టి చంద్రమౌళి, బొల్లంకనకయ్య, కూనబోయిన లక్ష్మణ్, నరసింహారెడ్డి, సలీం, తెలంగాణ శీను, సార నారాయణ, ఎర్రోజు ప్రభాకరాచారి, జ్ఞానేశ్వర్ తదితరులను సర్పంచ్ మోహన్ రావు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు తీపిరెడ్డి తిరుపతిరెడ్డితో పాటు గ్రామస్తులు చింతలపల్లి సామిరెడ్డి, చిలుకల వెంకట్‌రెడ్డి, గుడికందుల సత్యంరెడ్డి, ఇట్టి రెడ్డి పెద్దిరెడ్డి, చింతలపల్లి రాజురెడ్డి, గోదగాని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 1000 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను 1000 రకాలుగా మోసం చేస్తూ కాలం గడిపిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను,హామీలను ప్రజలకు చైతన్య పరుస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ పార్టీ శ్రేణులతో వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి తెలంగాణ చౌక్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన ప్రదర్శనను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిన సంక్షేమ పథకాల బాకీ కార్డులను నివాసాలు,దుకాణాలలో అందజేసి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సాక్షిగా బాండ్ పేపర్ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. వంద రోజులలో అమలు చేస్తామన్న హామీలను వెయ్యి రోజులుగా ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలం గడిపిందన్నారు.రైతులు, మహిళలు,యువత, వెనుకబడిన వర్గాలను ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని,ఆ మోసపూరిత వైఖరిని ఎండగట్టడానికే ఈ 420 అడుగుల ఫ్లెక్సీతో వినూత్నంగా ర్యాలీ చేపట్టామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారంటీలు అన్నారు, ఎన్ని అమలు అయ్యాయి, ఎంత మందికి అయ్యాయన్నారు100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అన్నారు,1000 రోజులు అయినా పూర్తిగా అమలు కాలేదన్నారు.మహిళలకు నెలకు రూ 2,500, రైతులకు రూ 15,000, కూలీలకు రూ12,000, విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా, వృద్ధులకు రూ 4,000 ఇలా లెక్కకు మంచిన హామీలు అమలు కాలేదన్నారు.ఒక్కో పథకం వారీగా చూస్తే ఆరు గ్యారంటీల అసలు విషయం తెలుస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్క మహిళలకు ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు కాలేదు. కొన్ని అసలు ప్రారంభం కాలేదన్నారు. మహాలక్ష్మి పథకం,రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం,చేయూత లాంటి పథకాలు పూర్తిస్థాయిలో ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, మండలాల అధ్యక్షులు,పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఆత్మహత్యలు హార్ట్‌ఎటాక్‌లను అరికట్టాలి



**8వ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 2:** సింగరేణి సంస్థలో కార్మికుల ఆత్మహత్యలు, హార్ట్‌ఎటాక్‌లను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఆయన కోరారు .బుధవారం 8వ కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు సింగరేణి కార్మికులను మోసం చేశాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.మెడికల్ బోర్డుల హామీ ఏమైంది సింగరేణిలో నెలకు మూడు మెడికల్ బోర్డులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని రాజిరెడ్డి విమర్శించారు. రెండు దఫాలుగా నిర్వహించిన మెడికల్ బోర్డుల్లో 50 మందిని కూడా అన్‌ఫిట్‌గా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు.మెడికల్ అన్ఫిట్ కోసం ఎదురుచూస్తున్న కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు .సెప్టెంబర్ 8 తర్వాత కార్మికుల తీర్పు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాల కాలపరిమితి సెప్టెంబర్ 8తో ముగుస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు సంఘాల వైఫల్యాలను కార్మికులు గుర్తించాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమైన సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.రాబోయే రోజుల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని మిరియాల రాజిరెడ్డి తెలిపారు.విలేకరుల సమావేశంలో నాయకులు కర్క శ్రీనివాస్‌రెడ్డి, అబ్బు శ్రీనివాసరెడ్డి, ముసుగుల అనిల్‌రెడ్డి, బొడ్డు రమేష్, బేతి రవితేజ, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, రమేష్, రాజేందర్, తిరుమల్‌రెడ్డి, నారాయణ, సుమన్, కుమారస్వామి, మనోజ్, వేమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణలు హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. .ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, షేక్ రియాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, జిల్లా కార్యదర్శి అలువాల చందు, చొక్కాల రాము, పట్టణ ఉపాధ్యక్షులు బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి నీలం రవీందర్, నేదునూరి లక్ష్మణ్, నాయకులుమేకల కమలాకర్, కాసర్ల రాజు, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# నిజాంసాగర్ నుంచి సాగునీరు విడుదల



**నిజాంసాగర్, ఎప్టెంబర్ 2 (జనం సాక్షి)** నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. వానాకాలం పంటల సాగునీటి అవసరాల కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు బుధవారం సాగునీటిని విడుదల చేశారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతా రావు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల కావడంతో నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు వానాకాలం పంటల సాగుకు మరింత భరోసా ఏర్పడిందికాలువల ద్వారా నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట అధికారులతో సమన్వయం చేసుకుని నీటిని సక్రమంగా అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న సాగునీటిని రైతులు పొదుపుగా, సక్రమంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రైతుల్లో ఆనందం సాగునీరు విడుదల కావడంతో నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతుల్లో ఆనందం నెలకొంది. సకాలంలో నీరు అందడంతో పంటల సాగుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలో వ్యవసాయ పనులు మరింత ఊపందుకోనున్నా యి.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు .నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలతో ఆయకట్టు రైతులకు సాగు భరోసా లభించగా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.

## పెద్దపల్లి నుంచి గోదావరిఖని వెళ్లే ఆర్టీసీ బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలి



**కమాన్ పూర్, సెప్టెంబర్ 02, (జనంసాక్షి ):** పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు వెళ్లే టీజీఎస్ఆర్టీసీ బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పెంచికల్‌పేట్ గ్రామం నుంచి ప్రతిరోజూ అనేక మంది ప్రజలు పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు, మహిళలు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం గ్రామం మీదుగా సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల పెద్దపల్లి నుంచి గోదావరిఖనికి వెళ్లే బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడిపిస్తూ, గ్రామ ప్రజలకు అనుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ కోరారు. గ్రామ ప్రజల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి త్వరగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## 9నుంచి చిగురుమామిడి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు పోటీల నిర్వహణ



**చిగురుమామిడి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహించనున్నామని మండల విద్యాశాఖ అధికారి చింతల జయప్రద తెలిపారు.బుధవారం మండల వనరుల కేంద్రంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ విద్యా సంవత్సరానికి పాఠశాల క్రీడా సమాఖ్య క్రీడా తేదీలను,నిర్వహించే క్రీడల పై చర్చించారు. బాలబాలికలకు అండర్ 14, అండర్ 17 వయస్సు విభాగాలలో ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు.అలాగే ఈ పోటీలను మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఇందుర్తి పాఠశాలలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.9వ తేదీన బాలికలకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,పోటీలను,10వ తేదీన బాలురకు ఖో ఖో, కబడ్డీ,వాలీబాల్ పోటీలను, అలాగే 11వ తేదీన బాలబాలికలకు అథ్లెటిక్స్ క్రీడాంశంలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో ప్రతిభ చాటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో పాల్గొనే మండల జట్లకు ఎంపిక చేయనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రామంచ ప్రధానోపాధ్యాయులు ఎస్ దామోదర్,వినాయ ధర్ రాజు,మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనకం సమ్మయ్య, ఫిజికల్ డైరెక్టర్లు సూర్య ప్రకాష్,సఫియా,రజత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కరెంటు సమస్యను తీర్చిన సెస్ డైరెక్టర్

**ముస్తాబాద్ సెప్టెంబర్ 02( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తాండ పాఠశాలలో 3 పీస్ లైన్ వేయించి ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ భూక్యా సరిత రవి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చందర్ , మాజీ సర్పంచ్ కట్ట బాపు రావు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మోర్రాయిపల్లె ఉప సర్పంచ్ పల్లె ఆనంద్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6, 7, 8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కొందరు దళారులు కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ ఇల్లంతకుంట మండల నాయకులు శ్రావణపెల్లి మల్లేశం, మధు, భూంపెల్లి భూంరెడ్డి, గుంటి మొండయ్య, తిరుపతి, కదురు మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభ ను విజయవంతం చేయండి



**గన్నేరువరం, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**అమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 6 ,7 ,8 తేదీల్లో కరీంనగర్ లోని జరిగే ఏఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల్లో తీర్మానం చేయడం జరుగుతుంది అని తెలిపారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు ఈఎస్ఐ ,పీఎఫ్, సౌకర్యం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మొదటిరోజు 6వ తేదీన బహిరంగ సభ జరుగుతుంది ఇట్టి బహిరంగ సభకు మండలంలోని హమాలీలు, అసంఘటితరంగా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి లు పిప్పల కనకయ్య, కూన మల్లయ్య ఏఐటీయూసి మండల నాయకులు బుర్ర శ్రీను,ముడికే శ్రీను, దాసరి శ్రీనివాస్, కోర్వి మల్లయ్య, మంగరపు రవి,ఒల్లల రవి, దుర్మట్ల మల్లేశం, ఒల్లల కనుకయ్య, మునికంటి రాములు, శ్రీధర్,నర్సింగాపూర్ రవి, మఠం శివరాం,నందనవేణి రాములు, దాసరి ఐలయ్య, దాసరి ఆంజనేయులు, గూడెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఈతవనాల పెంపుతో పర్యావరణ పరిరక్షణ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 జనం సాక్షి :**పర్యావరణ పరిరక్షణకు ఈతవనాలు దోహదపడటంతోపాటు..వాటిపై ఆధారపడే గీత కార్మిక కుటుంబాలకు జీవనోపాధిని అందిస్తున్నాయని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్-2 అధ్యక్షుడు జి. సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు. ఈత చెట్లను విస్తారంగా పెంచి సంరక్షించడంతో పచ్చదనాన్ని పెంచడమే కాకుండా గీత కార్మికుల సంప్రదాయ వృత్తికి అండగా నిలవచ్చని పేర్కొన్నారు. బుధవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్--2, ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు జి. సత్యనారాయణ గౌడ్ నేతృత్వంలో ఈతవన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈత మొక్కలు నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈత చెట్ల పెంపకం, సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్, ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో స్వప్న, ఎస్సైలు మల్లేష్, గంగాధర్, మమతతోపాటు ఎక్సైజ్ సిబ్బంది హాజరయ్యారు. ఈతవనాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈత చెట్లు గీత కార్మికుల జీవనాధారంగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచేందుకు మరిన్ని మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాటిన మొక్కలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా అవి ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఈతవనాలను కాపాడటంతోపాటు కొత్త వనాలను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈత చెట్లు పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని, మరోవైపు కల్లు గీత ద్వారా గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని వివరించారు. అందువల్ల ఈతవనాల సంరక్షణను పర్యావరణ పరిరక్షణతోపాటు గీత కార్మికుల జీవనోపాధికి సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఈతవనాల పెంపకం, సంరక్షణకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్--2 డైరెక్టర్లు శ్రీహరి గౌడ్, బాలా గౌడ్, గంగాధర్ గౌడ్, దుర్గా గౌడ్‌తోపాటు సంఘం సభ్యులు, గీత కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు గడువులోగా పూర్తి చేయాలి



**8వకాలనీ,సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** రామగుండం ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఆయన ప్రభుత్వ పాఠశాల లు, అల్లూరు యూపీహెచ్‌సీ, లక్ష్మీపురం వీర్లపల్లి రహదారి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారుకిచెన్ షెడ్లు, ఇతర మరమ్మతులు, మరుగుదొడ్ల పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి నెల రోజుల్లోగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎన్‌సీడీ స్క్రీనింగ్ పెంచాలి అనంతరం అల్లూరు యూపీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ సేవలు, వైద్యుల అందుబాటు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్ తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రంలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ శాతం తక్కువగా ఉందని గుర్తించిన ఆయన అర్హులైన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మూడు నెలల్లో రహదారి పూర్తి లక్ష్మీపురం నుంచి వీర్లపల్లి వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి మూడు నెలల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు .పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, రహదారుల అభివృద్ధి పనులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్‌కుమార్, డిప్యూటీ ఇంజనీర్ మారుతి, ఏఈ నరేష్, యూపీహెచ్‌సీ డా. దివేన, ఆర్అండ్‌బీ ఏఈ జావిద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో జాతీయ పోషకాహార వారోత్సవాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ (జనం సాక్షి):**హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు సెప్టెంబర్ మొదటి వారము (1 తేదీ నుండి 7 తేదీ వరకు )జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా విద్యార్థులలో పోషక ఆహారంపై అవగాహన పెంచేందుకు జమ్మికుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికల) నందు 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సమతుల ఆహారం – ఆరోగ్యకర జీవితం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన ఆరోగ్యానికి అసలైన బలము మనం తీసుకునే పోషకాహారం మాత్రమే, కడుపు నిండడమే కాదు శరీరానికి అవసరమగు పోషకాలు అందడమే ముఖ్యమని పిల్లల ఎదుగుదల పెద్దల ఆరోగ్యానికి పోషకాలు అవసరమని,రుచి కోసం కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారము తీసుకోవాలని తెలిపారు. బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను విద్యార్థులకు అందించారు.అనంతరం సమతుల ఆహారంపై ఉపాధ్యాయ బృందం మాట్లాడారు చివరగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన డి.హర్షిత, సిహెచ్.ఆశ్రిత,పి.సహస్ర, ఎన్. లిఖిత, ఎం.మోక్షజ్ఞ లను ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం



గంగాధర సెప్టెంబర్02 (జనంసాక్షి):చొప్పదండి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.బుధవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో మండలంలోని ఆచంపల్లి నాలుగు ,చిన్న ఆచంపల్లి ఒకటి,భూరుగుపల్లి ఒకటి ,చర్లప ల్లి.ఎన్.ఒకటి, నారాయణపూర్ నాలుగు ,లింగం పల్లి ఒకటి,గంగాధర రెండు,మధురనగర్ మూడు, ర్యాలపల్లి మూడు,గర్శకుర్తి ఐదు, ఉప్పరమ ల్యాల మూడు,లక్ష్మిదేవిపల్లి రెండు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యేఅంద జేశారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిర మ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి ఇండ్లు లేని వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈఓ దమ్మని రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ముద్దం నగేష్, సర్పంచ్ లు వేముల భాస్కర్,చిందం ఆంజనేయులు, రాజన్న,ఆరే తేజశ్రీ రాజశేఖర్,గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,ధీకొండ బాబలక్ష్మి మధు,ఈటవేని శ్రీనివాస్, దానే అనసూర్య పాల్గొన్నారు.

# ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి



**జనం సాక్షి సెప్టెంబర్ 2 గాంధారి:** ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని విశ్వబ్రాహ్మణులు అని రంగాల్లో ముందు ఉండాలని సంఘం జిల్లా అధ్యక్షుడు దేమె రాజు చారి అన్నారు. బుధవారం గాంధారి మండల కేంద్రంలోని స్థానిక హారాలే గార్డెన్స్ లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి ఆయన విచ్చేశారు. ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా స్థాయినాయకులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు విశ్వబ్రాహ్మణ జెండా ఎగరవేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం దీనిని గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కులాల వారు రాజకీయంగాముందు ఉన్న కేవలం విశ్వబ్రాహ్మలు మాత్రం ఏ రంగంలో లేకుండా వెనకబడి ఉండడాన్ని ప్రభుత్వం గుర్తించి సరైన ప్రోద్భలాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాతో పాటు రాష్ట్రంలో కొన్ని గ్రామాలలో మాత్రమే సర్పంచులు, వార్డు సభ్యులుగా గెలుపొందారని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండి మన డిమాండ్ లను సాధించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లోవిశ్వబ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్ల భీమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల సిద్ధిరాములు, గాంధారి మండల అధ్యక్షుడు కమ్మరి సురేష్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అవుసుల రాజు చారి, గాంధారి సంఘం అధ్యక్షుడుకమ్మరి పండరి, జిల్లా మాజీ అధ్యక్షుడు పుండరీ చారి, మండలంలోని అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# నత్తనడకన మానేరు వంతెన పనులు

## ఇబ్బందుల్లో మూడు జిల్లాల ప్రజలు



గంభీరావుపేట, సెప్టెంబర్ 2, (జనం సాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం సమీపంలోని మానేరు వాగుపై చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదు ర్కొంటున్నారు. నాలుగేళ్లుగా పనులు కొనసాగుతు న్నప్పటికీ వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంతో రాకపోకలకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రహదారే ప్రజలకు ఆధారంగా మారింది. అయితే వర్షాకాలంలో మానేరు వాగు ఉధృతంగా ప్రవహించిన ప్రతిసారీ ఈ రహదారి కొట్టుకుపోతు ండటంతో గంభీరావుపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు గతంలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతం ఒకప్పుడు మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేట ప్రస్తుతం మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగుతోంది. . ఆయన హయాంలో గంభీరావుపేట--లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై లోలెవల్ వంతెన తో పాటు జూనియర్ కళాశాల, ప్రభుత్వ వైద్యశాల తదితర వసతులు అందుబాటులోకి వచ్చాయి. 1991--92లో ఆయన మృతి చెందినప్పటికీ ఆయన హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నేటికీ ప్రజలకుఉపయోగపడుతున్నాయి అయితే వంతెన నిర్మాణ పనులు వేగంగా సాగకపోవడంతో తాత్కాలిక రహదారిపైనే ప్రజలు ఆధారపడాల్సి వస్తోంది. వర్షాలు కురిసి మానేరు వాగు ఉధృతంగా ప్రవహించిన సమయంలో మట్టి రహదారి కొట్టుకుపోవడం సాధారణంగా మారింది. ఇప్పటికే రెండుసార్లు వరద నీటికి రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.నాలుగేళ్లుగా కొనసాగుతున్న వంతెన పనులకు ముగింపు పలికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అప్పటి వరకు తాత్కాలిక రహదారి విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని గంభీరావుపేట, ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 02( జనం సాక్షి)**ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన మహా నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడు మరియు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని గజ్జెల రాజు అన్నారుకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆరుట్ల మహేష్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను కుమార్, యూత్ మండల అధ్యక్షులు రంజాని నరేష్, సీనియర్ నాయకులు ఎదునూరి భానుచందర్, మరియు తలారి నర్సయ్య, గ్రామ అధ్యక్షులు కొప్పు రమేష్, భాను, బండారి సాయి, సురేష్.దేవయ్య. దేవరాజు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



**రామగిరి జనం సాక్షి 01:**బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సింగరేణి రామగుండం-3 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న వి.పి.వర్గీస్ సెక్యూరిటీ సర్వీస్ కంపెనీకి చెందిన 120 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తమ విధులను అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆస్తులను కాపాడాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఐడెంటిటీ కార్డుల ద్వారా సిబ్బందికి అధికారిక గుర్తింపు లభించడం, హాస్పిటల్ బుక్స్ ద్వారా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తమ విధులను అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆస్తులను కాపాడాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం. రామచంద్రారెడ్డి, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, డివై పి ఎం ఎన్. వంశీధర్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, వి పి వర్గీస్ కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పిట్ కార్యదర్శులు శ్రీనివాసరాజు, గోపతిరమేష్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మబ్బు శంకర్, బి. కిరణ్ రెడ్డి, ఆకుల వెంకన్న తో పాటు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి




**కమ్మర్పల్లి సెప్టెంబర్ 02(జనంసాక్షి)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెలో చిరకాలం నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేసిన నాయకుడని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, మండల మాజీ అధ్యక్షులు సుంకేట రవి, జిల్లా సెక్రటరీ శ్రీరామ మురళి,తక్కురి దేవేందర్,తిప్పి రెడ్డి శ్రీనివాస్, హాస కొత్తూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్, నిమ్మ రాజేంద్రప్రసాద్,బుచ్చి మల్లయ్య,సల్లూరు గణేష్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి మార్కౌట్



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కౌట్ వేసారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలని, వెంట వెంటనే బిల్లులు రావడం జరుగుతుందని తెలిపారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివాజీ, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి బుధవారం విద్యార్థులకు చికెన్ పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్



**జనం సాక్షి సెప్టెంబర్ 2 గాంధారి:** గాంధారి మండలం నుండి గండిపేట్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు దాదాపు 100 మంది విద్యార్థులకు ప్రతి బుధవారం రోజున గండిపేట్ మాజీ సర్పంచ్ అబ్దుల్ ఫారూఖ్ చికెన్ అందించి మధ్యాహ్న భోజనం కు చికెన్ తో విద్యార్థులు భోజనం చేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా, పటిష్టంగా ఉండేందుకు ప్రతి బుధవారం రోజు స్కూల్ మొత్తం మధ్యాహ్న భోజనంలో చికెన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. దాదాపు 100 మందికి సరి పోయేలా చికెన్ అందిస్తున్నామని అన్నారు. ఈ బుధవారం నుండి ప్రతి బుధవారం చికెన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల 100 రోజుల్లో 100% అక్షరాస్యత



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 జనం సాక్షి** :బుధవారం నిజామాబాద్ జిల్లా లోని మోస్ర మండలం గోవూర్ గ్రామం లో ఉల్లాస్ "ఈచ్ వన్ టీచ్ ఫైవ్ " కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడం జరిగింది. 100 రోజుల్లో 100% అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో, గ్రామంలో గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ప్రతి ఒక్కరూ కనీసం ఐదుగురు నిరక్షరాస్యులకు చదువు నేర్పే విధంగా "ఈచ్ వన్ టీచ్ ఫైవ్ " కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ సౌజన్యం తో కుట్టు శిక్షణ కేంద్రాన్ని కూడా ప్రారంభించడం జరిగింది. అక్షరాస్యతతో పాటు మహిళలు,గ్రామీణ ప్రజలకు నైపుణ్యాభివృద్ధి,స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మకు అక్షరమాల, నిరక్షరాస్యుల గుర్తింపు మరియు నమోదు, లీటరసీ లెర్నింగ్ సెంటర్స్ ద్వారా అక్షరాస్యత తరగతులు, ఈచ్ వన్ టీచ్ ఫైవ్ కార్యక్రమం అమలుపై అవగాహన కల్పించడం జరిగింది. మోస్ర మండలాన్ని 100 రోజుల్లో 100% అక్షరాస్యత సాధించే మండలంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు, అధికారులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సాయ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపసంచాలకులు వయోజన విద్య ఏ పురుషోత్తం,గోవూర్ సర్పంచ్ రవి , లీడ్ బ్యాంక్ మేనేజర్ , టాస్ కోఆర్డినేటర్ , ఎంపీడీఓ ,ఎం ఈవో ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# డిగ్రీ విద్యార్థులకు టాస్క్పై అవగాహన



**గంభీరావుపేట, సెప్టెంబర్ 2, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు టాస్క్ (ూూఖ)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడంతో పాటు ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్పై పట్టు సాధించినప్పుడే ఉద్యోగ అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోగలరని తెలిపారు టాస్క్ కరీంనగర్ బ్రాంచ్ రిలేషన్ మేనేజర్, రిసోర్స్ పర్సన్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ టాస్క్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. డిగ్రీ చదువుతున్న సమయం లోనే కాకుండా, డిగ్రీ పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం కూడా టాస్క్ ద్వారా పొందే శిక్షణలు ఉపయోగపడతాయని తెలిపారు. 21వ శతాబ్దపు ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్, క్యాంపస్ టు కార్పొరేట్, ఎంటర్ప్రెన్యూర్షిప్, సాఫ్ట్ స్కిల్స్, ఎంప్లాయబుల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలను టాస్క్ ద్వారా పొందవచ్చని వివరించారు. టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కేవలం డిగ్రీ అర్హతతోనే సరిపోదని, డిగ్రీతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. టాస్క్ ద్వారా నిర్వహించే వివిధ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు .కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, పాక ధర్మపురి, డాక్టర్ ఆంజనేయులు, వి. వాణి, డాక్టర్ అడివిష్ణు, డాక్టర్ కె.వి. బిక్షమయ్య, మహేష్, శంకర్, దీపిక, భార్గవి, ఆకల్య తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలు అమలు చేసినంకనే కాంగ్రెస్ పార్టీ ఓట్లకు రావాలే



**మంథని, సెప్టెంబర్ 02, (జనంసాక్షి)** : ఆరు గ్యారెంటీలు అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేయి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన తో నిరసన కార్యక్రమం చేపట్టి, బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వేయి రోజులు గడిచినా ఒక్క హామీ నెరవేర్చని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. గొప్పగా మానీఫెస్టో రాసిన దుద్దిళ్ల శ్రీధర్ ఆ మానీఫెస్టోను మర్చిపోయాడని, హామీలు అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పోలీసులకు చెప్పామని అన్నాతమ్ముళ్లు చెప్పినట్లు వింటే అబాసుపాలు అవుతారని, అయినా కేసులు పెట్టి కోర్టులో చివాట్లు తింటున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఏటీఎం కార్డులు చూపించి యువతను, విద్యార్థులను మోసం చేసిన ఘనత దుద్దిళ్లదేనని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా మానీఫెస్టోను ప్రజలకు చూపిస్తామని అన్నారు. మంథని అభివృద్ధి, భవిష్యత్ గురించి ఏనాడు ఆలోచన చేయడం లేదని, రోడ్ల విస్తరణ పేరుతో వ్యాపారాలను రోడ్డున పడేశాడని వాపోయారు. కూల్చివేతల్లో టౌన్లో ఒక న్యాయం రోడ్డు మీద వాళ్లకు ఒక న్యాయం చేస్తున్నారని, పట్టణంలో రోడ్ల విస్తరణ సమయంలో పరిహారం ఇచ్చారని, ఇక్కడ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అధికారులు, పోలీసులను వాడుకుని ఎలా చేసుకోవాలన్నారు.

# ఆర్‌జీ2లో ఘనంగా వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



**8 ఇంక్లైన్ కాలనీ(జనంసాక్షి) సెప్టెంబర్ 2:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-2 ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (బొూడ+ూ) ఆధ్వర్యంలో 2026-27 ఇంటర్ డిపార్ట్‌మెంటల్ వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవం బుధవారం సీఈఆర్ క్లబ్, ఆర్‌జీ-2లో ఘనంగా జరిగింది. కబడ్డీ పోటీలతో ఈ క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌జీ-2 ఏరియా జనరల్ మేనేజర్, అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ హాజరై క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికార ప్రతినిధి ఆర్‌జీ-2 ఎన్. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా ఎస్ఓ టు జీఎం, బొూడ+ూ



వైస్ ప్రెసిడెంట్ ఎం. రాముడు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల ఆరోగ్యం, ఉత్సాహం, మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావం, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు కూడా క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలని ఆయన కోరారు. ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గౌరవ కార్యదర్శి పి. శ్రావణ్ కుమార్ వందన సమర్పణ చేశారు. కబడ్డీ పోటీలతో ప్రారంభమైన క్రీడా పోటీలు సెప్టెంబర్ 13 వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా వాలీబాల్, ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, కల్చరల్ మీట్, క్యారమ్స్, చెస్ తదితర పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు అబ్దుల్ కలాం స్టేడియం, సీఈఆర్ క్లబ్‌లలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎం. నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ అక్రం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కలవేన రాజమౌళి, షిఫ్ట్ జమేదార్ గూడెపు శ్రీనివాస్, బొూడ+ూ కార్యవర్గ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్జీఎఫ్ అర్బన్ క్రీడా పోటీలు



**కరీంనగర్ కల్చరల్, సెప్టెంబర్ 2 ( జనం సాక్షి)**కరీంనగర్ అర్బన్ మండల పరిధిలో 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి భద్రయ్య తెలిపారు. బుధవారం మంకమ్మతోటలోని మండల వనరుల కేంద్రంలో కరీంనగర్ అర్బన్ ఎస్జీఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ భద్రయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఎస్జీఎఫ్ ప్రధాన ఉద్దేశమన్నారు..అనంతరం ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి బన్సిలాల్, అర్బన్ కార్యదర్శి అంతటి శంకరయ్య మాట్లాడుతూ క్రీడా పోటీలను క్రీడా స్ఫూర్తితో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. గతంలో కరీంనగర్ అర్బన్ క్రీడాకారులు సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, ఈసారి కూడా అదే పట్టుదలతో పనిచేసి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్జీఎఫ్ మాజీ కార్యదర్శి వేణుగోపాల్, ప్రైవేటు పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శ్రీధర్ గౌడ్, కార్యదర్శి దారం గౌతం రెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్, పీడీలు, పీఈటీలు శ్రీధర్ రెడ్డి, లింగారావు, చిరంజీవి, నరేష్, వనిత, అనిల్, అఖిల, సిలివేరి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రైవేటు పీఈటీల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ భద్రయ్యతో పాటు ఎస్జీఎఫ్ జిల్లా, అర్బన్ కార్యదర్శులు, మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శిని ఘనంగా సత్కరించారు.

# కోల్ ఇండియా స్థాయి లో రాణించాలి



**రామగిరి జనం సాక్షి** :కోల్ ఇండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతకాన్ని ఎగురవేయాలని లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ అన్నారు. వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 2026-27 వార్షిక క్రీడా పోటీలు బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు చెస్, క్యారమ్ పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించి, వార్షిక క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా క్రీడా నిర్వహణకు పెద్దపీట వేస్తూ ఎన్నో వసతులు కల్పిస్తుందని, క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా పోటీలలో సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. అనంతరం అన్ని క్రీడల కెప్టెన్ లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, ఏరియా క్వాలిటీ విభాగాధిపతి ఎండీ.ఆసిఫ్ యాసిన్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడల సమన్వయకర్త బుర్ల సదానందం, మహిళ రిప్రజెంటివ్ మమత, తో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నరసింహస్వామి ఆలయం



**రుద్రంగి ఆగస్టు 2(జనం సాక్షి)**రుద్రంగిలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శ్రావణ మాస శనివారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. రుద్రంగిలో ఒక ఆనవాయితీ ఉంది - శ్రావణ పౌర్ణమి తర్వాత వచ్చే శనివారం, బుధవారం రోజుల్లో స్వామివారికి బియ్యం సమర్పించడం ఇక్కడ అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఆచారం ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు చాలా పుణ్యప్రదంగా భావిస్తారు. అందుకే ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని, తాము తెచ్చిన బియ్యాన్ని స్వామివారికి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రుద్రంగిలో ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి



**రుద్రంగి సెప్టెంబర్ 2( జనం సాక్షి)**దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు రుద్రంగి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, రైతు, విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి,సర్పంచ్ గండి నారాయణ,మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రాధాన్యత ఇవ్వడం పార్టీని బలోపేతం చేయడం గొప్పవిషయం



**భిక్కనూరు సెప్టెంబర్ 02 (జనం సాక్షి)**:-భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి సొసైటీ డైరెక్టర్ గా యువతకు ప్రాధాన్యత కల్పించడం వల్ల గ్రామల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ అన్నారు, ఇటీవల నూతనంగా ఎన్నికై పదవి బాధ్యతలు తీసుకున్న సోసిటీ డైరెక్టర్ సామ రాకేష్,వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లెపు శశిలను శాలువాతో సన్మానించి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో చురుకుగా పనిచేస్తు ప్రజా సేవలో ముందుంటున్న యువ నాయకులకు ప్రజాప్రతి నిధులుగా అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు, యువ కార్యకర్తలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు, రామేశ్వర్ పల్లి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నూతన ప్రజా ప్రతినిధులు యువకులు కృషి చేయాలని యువజన అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ సూచించారు, ఈక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నికైన సామ రాకేష్, వల్లెపు శశి లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీడీఓ జగన్మోహన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02 ( జనంసాక్షి)** :పంచాయతీరాజ్ శాఖలో సుదీర్ఘంగా 43 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఎంపీడీవో చెక్కబండి జగన్మోహన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవాన్ని బుధవారం కరీంనగర్‌లోని టీఎన్జీవోస్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అనంతరం పంచాయతీ కార్యదర్శిగా, మండల పంచాయతీ అధికారిగా, ఎంపీడీవోగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ, పంచాయతీరాజ్ శాఖలో 43 సంవత్సరాల పాటు సేవలందిం చారు. ఈ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ హాజరై, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు లతో కలిసి జగన్మోహన్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా



జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో పనిచేసే అవకాశం ప్రతి ఉద్యోగికి అదృష్టమని అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు ప్రజలతో నేరుగా మమేకమై, ముఖ్యంగా పేద ప్రజలకు సేవలందించే అవకాశం ఈ శాఖ ద్వారా లభిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు, టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ రాము, దివ్యదర్శన్ రావు, సర్దార్ హరేమేందర్ సింగ్, రాజేష్ భరద్వాజ్, టీఎన్జీవోస్ ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ ఇ.శారద, ఎంపీడీవోలు సతీష్ రావు, నరసింహారెడ్డి, డీఎల్ పి ఓ శ్రీనివాస్, హరికృష్ణ, గోదారి అజయ్ కిరణ్, రేవంత్ రెడ్డి, ఎంపీ ఓలు, ఎంపీడీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల చెక్ అందించిన హెచ్డిఎఫ్సి లైఫ్



**జనం సాక్షి సెప్టెంబర్ 2** గాంధారిగాంధారి మండలంలోని గౌరరం గ్రామానికి చెందిన లక్ష్మి హెచ్డిఎఫ్సి లైఫ్ ద్వారా ఇన్సూరెన్స్ తీసుకోవడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబానికి 24 గంటల లోపు 20 లక్షల చెల్లించిన హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చెల్లించడం జరిగిందని అడ్వైజర్ కాశీరాం తెలిపారు. కష్టకాలంలో మీకు అండగా హెచ్డిఎఫ్సి లైఫ్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పురుషోత్తం గౌడ్ డెవలప్మెంట్ మేనేజర్ అశోక్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా 20 లక్షలు చెక్కు బాధిత కుటుంబానికి అందజేశారు.

## ఇందిరమ్మ కుట్టుమిషన్ పథకంకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి



**భిక్కనూరు సెప్టెంబర్ 02 (జనం సాక్షి):**-భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, నిరుద్యోగ బిసి మహిళలలకు ఇందిరమ్మ కుట్టుమిషన్ పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా ఆటోమేటిక్ కుట్టుమిషన్లను అందించేందుకు ఈపథకాన్ని బీసీ సంక్షేమశాఖ ద్వారా అందించనుంది అని మండల పరిషత్ అధికారి సవితారెడ్డి తెలిపారు,ఈస్కీంకు అర్హతకోసం వయసు 18 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి,గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1.5 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయల వార్షిక ఆదాయం ఉన్న మహిళలు ఈపథకం పొందటానికి అర్హులు,ఈస్కీం ద్వారా లబ్ధి పొందాలనుకునేవారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయధృవికరణ పత్రం,కులధృవికరణ పత్రం, కుట్టు మిషన్ ట్రైనింగ్ సర్టిఫికెట్ వంటి పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి,దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ లో జరుగుతుంది,ఈనెల సెప్టెంబర్ 15 తేదీ లోపు దరఖాస్తు పూర్తి చేసుకొని ఆన్లైన్ కాఫీ రెండు జతలు జిరాక్స్ నకలుతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేస్తూ మండల పరిషత్ కార్యాలయంలో నిర్ణీత వ్యవధిలో అందజేయాలని మండల పరిషత్ అధికారి సవితారెడ్డి తెలిపారు చివరి తేదీ సెప్టెంబర్ 15 వరకు ఈ పథకానికి అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రుద్రంగిలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం



**రుద్రంగి ఆగస్టు 2 జనం సాక్షి** రుద్రంగి మండల కేంద్రంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ క్రీడల ఎంపిక సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రారంభమయ్యాయిమండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) రుద్రంగిలో ఈ ఎంపికలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు .సీనియర్, జూనియర్ కేటగిరీలలో బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్పందించి తమ పాఠశాలల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను తప్పక పాల్గొనేలా చూడాలని కోరారు.ఈ ఎంపికలను స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు హనుమం తు ఆధ్వర్యంలో మండల వ్యాయామ ఉపాధ్యాయ బృందం నిర్వహిస్తుం దని తెలిపారు.

# జమ్మికుంట మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ సమావేశం

**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎం ఆర్ సి భవనంలో ఎంఈఓ మంథని హేమలత ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంట లోని పాఠశాలల వ్యాయామవిద్య ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ప్రేమలత తెలిపారు. ఈ సమావేశం లో యు 14, యు. 17 బాల బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ ,వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించ ునున్నట్లు తెలిపారు. ఈనెల 9,వ తేదీ నా యు/14, యు/17 బాలికల విభాగం లో ఖోఖో, కబడ్డీ,వాలీబాల్ పోటీలు,10 పదవ తేదీన యు/14, యు/17 బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ ,వాలీబాల్ పోటీలు,11 తేదీన యు/14, యు/ 17 ఇయర్స్ బాలుర బాలికలకు అథ్లెటిక్స్ అంశాలలో పోటీలునిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల తొమ్మిది నుండి 11వ తేదీ వరకు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ ఎంపిక పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థిని



విద్యార్థులుయు/14,01/01/2013యు/17,01/01 /2010 తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు కరీంనగర్ జిల్లా లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కబడతారని అన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో 8వ తేదీ లోపు పోటీల్లో పాల్గొనుటకు జమ్మికుంట లోని పాఠశాలను నమోదు చేసుకోవాల్సిందిగా,అదే రోజున డ్రా తీయుటకు నిర్ణయించనైనదని తెలిపారు . ఈ సమావేశానికి జమ్మికుంట మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వి. శ్రీలత ,జి రేణుక ,జి శ్రీను, హఫ్సా గారలు హాజరయ్యారని తెలిపారు. పోటీలలో పాల్గొనే పాఠశాలలు సమాచారం కొరకు ఇతర వివరముల కొరకు జమ్మికుంట మండల కన్వీనర్ ప్రేమలత ఫోన్ నెంబర్ 8099690998 జెడ్ పి ఎస్ ఎస్ బాయ్స్ స్కూల్ జమ్మికుంట ని సంప్రదించాలని కోరారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 జనం సాక్షి :గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం కమిషనర్ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ , భద్రతా ఏర్పాట్లు , శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు , గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన , సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల




అనుమతులు తీసుకోవడంతో పాటు , పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు,అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా , సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు , గణేష్ మండపాల నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని , శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సార్వజనీక కమిటీ యొక్క సూచనల ప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ యాదవ్, ఏ.సీ.పి ట్రాఫిక్ మస్తాన్ అలీ , నిజామాబాద్ టౌన్ సీ ఐ శ్రీనివాస్ రాజ్ , టౌన్ 1 ఎస్ హెచ్ ఓ రఘుపతి , 4 టౌన్ ఎస్.హెచ్. ఓ సతీష్ , నార్త్ సీ.ఐ శ్రీనివాస్ సౌత్ సీ ఐ సురేష్ , ఎస్. ఐ లు మరియు సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు గణేష్ మండలి నిర్వాహకులు , ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### లేకపోతే సెప్టెంబర్ 8న ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన




సదాశివనగర్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సదాశివనగర్ మండల తాసిల్దార్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు భారీగా ఉన్నాయని వారు ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు.విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యను కొనసాగించడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.బకాయిలను వెంటనే విడుదల చేయని పక్షంలో సెప్టెంబర్ 8, 2026న సదాశివనగర్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం దశలవారీగా మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ సదాశివనగర్ మండల్ ఇన్చార్జ్ శివరామకృష్ణ, రాజశేఖర్, బాబుసాయి కుమార్, మోహన్, రామకృష్ణ, సంతోష్, సంజీవులు, భూపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా తలకట్ల పెద్ద గంగారెడ్డి



సిరికొండ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) : బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన తలకట్ల పెద్ద గంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుమా గంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.గౌరవ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు.తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి తలకట్ల పెద్ద గంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరికొండ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌటుపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి అరికెల సాయి రెడ్డితో పాటు వివిధ మండలాల కిసాన్ మోర్చా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) : బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి ఢిల్లీలోని ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏఐసిసి అధ్యక్షులు, ప్రతిపక్ష నేత, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ పటిష్టానికి చేపడుతున్నటువంటి పలు కార్యక్రమాలు చాలా అభినందనీయమని, కార్యకర్తల్లో జోష్ నింపుతున్నదని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో పార్టీ ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను వారు వివరించారు.

## తురకల మద్దికుంటలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణం సరి సమానం లేదు

- ప్రశ్నించిన వారిని దబయిస్తున్నారు. బెదిరింపులకు గురి చేస్తున్నారు
- ఇదేనా కాంగ్రెస్ పాలన.- వ్యతిరేకిస్తున్న గ్రామ ప్రజలు
- అందరూ సర్పంచ్ లేనా?

పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలో చేపట్టిన రోడ్డు వెడల్పు లో భాగంగా చేపట్టిన డ్రైనేజీ పనులను ముందుగా మట్టి తీసే క్రమంలో కాలువను కాంట్రాక్టర్,పాలకవర్గం చేసే పనిలో ఇష్టం వచ్చిన రీతిలో తీస్తున్నారని,కట్టిన ఇండ్లను, కూల గొడుతూ సరి సమానం తీయకుండా వారికి అనుకూల రీతిలో తీస్తున్నారని వార్డుల్లో చేపట్టిన డ్రైనేజీ పని చేయడం బాగాలేదని ఈదునూరి నంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు, ఎదురు తిరిగితే భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చాంద్ పాషా మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన డ్రైనేజీ, సరీ సమానం తీయకుండా ఒకచోట వెడల్పు, ఒకచోట దగ్గరికి తీస్తున్నారని, రోడ్డు కూడా లెవెల్ లేదని డ్రైనేజీ పైన వేసిన బిళ్ళలు కూడా ఎత్తుగా వేస్తున్నారని ప్రజలకు అలా వేస్తే నడవడం



ఇబ్బందికరంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ చేపట్టిన పనిలో నాణ్యత లేదని ఇష్టం వచ్చిన రీతిలో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు.

## క్షయ, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

కౌన్సెలింగ్, అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవీపై ఉన్న అపోహలు, భయాలను తొలగించేలా శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ప్రజలు స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.క్షయ, హెచ్ఐవీ నివారణ కార్యక్రమాల్లో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవిత్ర, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

-బిబిఎరవెల్లి ముత్యం రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి



సుల్తానాబాద్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) : రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ కమిటీ సమావేశం పూసా ల పెద్దమ్మ గుడి వద్ద జరిగింది.ఇందులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు అక్టోబర్ 10,11 తేదీల్లో రెండు రోజులు గోదావరిఖనిలో నిర్వహిస్తున్నామని, ఈ కౌన్సిల్ సమావేశాలకు సిఐటియు జాతీయ,రాష్ట్ర నాయకులు 34 జిల్లాల్లో అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.నిరంతరం పోరాటాల సంఘం అయిన సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను మొట్టమొదటిసారి గోదావరిఖనిలో నిర్వహిస్తున్నామని,వీటి జయప్రదం,కి జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు, అధికారులు,శ్రేయోభిలాషులు,సహాయ సహకారాలు అందించి నిర్వహణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.గోదావరిఖనిలో జరిగే సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలు,ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు,తదితర అంశాలను చర్చించి రాబోయే రోజుల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.కార్మిక హక్కుల రక్షణకై నిరంతరం ఉద్యమించి సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదానికి అన్ని వర్గాల వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐటియు రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు తాండ్ర అంజయ్య, సిఐటియు,సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, బండారి స్వామి, ఎల్లయ్య, రవీందర్, ఓదెలు, రమేష్, లచ్చయ్య, కుమార్, మల్లేష్,సతీష్, విలాస్,శీను, గోపి, శ్రీధర్, సుధాకర్ రావు, తిలక్, మహేందర్, రమేష్,నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి.. ప్రజలను మోసం చేయొద్దు

### కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట 420 అడుగుల భారీ బ్యానర్‌తో బీఆర్ఎస్ నిరసన

### నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి) ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను మోసం చేసిందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, ఉద్యోగాల కల్పన, సాగునీరు, విద్యుత్, నిరుద్యోగ సమస్య, యూరియా కొరత తదితర అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని, అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తామని అన్నారు.నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమానికి తరలివచ్చారు. అనంతరం కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ వార్డులో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ హామీలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు ముజీబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు గోపి గౌడ్, నల్లవెల్లి అశోక్, కౌన్సిలర్లు ఆఫీజ్, కుంభాల రవి, మన్సూర్, జెర్పీ నర్సింలు, మామిళ్ల లక్ష్మణ్, గిరిగంటి లక్ష్మణ్, స్వప్న, పిట్ల వేణు, కృష్ణాజీ రావు, మాసుల లక్ష్మీనారాయణ, పార్టీ ప్రతినిధి బలవంతరావుతో పాటు మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట, రాజంపేట, కామారెడ్డి, భిక్కనూర్ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవాబుపేటలో మిన్నంటిన కాంగ్రెస్ 1000రోజుల సంబరాలు

**బాణసంచా కాల్చి,స్వీట్లు పంపిణీ చేసిన నాయకులు..**

**మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ ప్రగతి పథం..**

**హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు అందే సురేష్..**



**చిగురుమామిడి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నవాబుపేట గ్రామంలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ,బాణసంచా కాలుస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షుడు అందే సురేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని కొనియాడారు. గత వెయ్యి రోజులుగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని,ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని వారు స్పష్టం చేశారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశంలో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనతో పాటు, నిరుపేదల సంక్షేమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రతినబూనాయి. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల అధ్యక్షుడు అంది సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,కాంతాల మహిపాల్ రెడ్డి, పూల లచ్చిరెడ్డి,ఎస్కె షాబుద్దీన్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు పశ్చిమ అజయ్ కుమార్,ఠాకూర్ నరేందర్ సింగ్,మాడ శ్రీనివాస్, సుద్దాల ప్రవీణ్ కుమార్,ఎనగందుల లక్ష్మణ్, బోయిని వంశీకృష్ణ,గుడిసె మల్లికార్జున్, ఠాకూర్ దిలీప్ సింగ్,కంది నాగరాజు,ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్,వర్కోలు సంతోష్ కుమార్, కూరెళ్ళ కిషోర్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంబరాలను విజయవంతం చేశారు.



## ఎడపల్లి మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఎడపల్లి, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు మల్కయ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సినీ నటుడు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో భాగంగా కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్కయ్య, బిజెపి సాయి, రమేష్, ఎరుకలి నాగ భూషణం, సందీప్, సురేష్, అమ్ములు, కంజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియా బ్రాంచ్ సెక్రటరీగా ముసుకుల అనిల్‌రెడ్డి

**రెబల్ యూత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**8వ ఇంక్లైన్ కాలనీ (జనంసాక్షి)** సెప్టెంబర్ 2 తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆర్జీ–2 ఏరియా బ్రాంచ్ సెక్రటరీగా ముసుకుల అనిల్‌రెడ్డి నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రెబల్ యూత్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కార్మికులకు అండగా నిలవడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబల్ యూత్ సభ్యులు గసిగంటి రవీందర్, కటకం సతీష్, లెక్కల బుచ్చిరెడ్డి, కరాటే రాజు, బురికి రమేష్, ఈగరాజు తదితరులు పాల్గొన్నారు.



**నూతన ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఇంటర్మీడియట్ లెక్చరర్ అసోసియేషన్**

**సైదాపూర్ సెప్టెంబరు 2 (జనం సాక్షి)**
ఇంటర్మీడియట్ విద్యా అధికారి సత్యనారాయణ ఆంజనేయులు ను కలిసి శుభాకాంక్షలు తెలిపినా కరీంనగర్ జిల్లా (టి జి ఎల్ ఎ) అధ్యక్షులు పి రాజశేఖర్‌కరీంనగర్ డి ఐ ఈ ఓ సత్యనారాయణ ఆంజనేయులు, తెలంగాణా గవర్నమెంట్ లెక్చరర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పెద్దాముత్తని రాజశేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల మౌలిక వసతులు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరడమైనది, డిఐఈఓ, మాట్లాడుతు, ప్రభుత్వం ఫ్రీ బుక్స్ ఫ్రీ ఎడ్యుకేషన్ ల్యాబ్ మెటీరియల్ అన్ని ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తుందివాటిని సద్వినియోగం చేసుకోవాలని అని కోరారు.విద్యార్థులు అధ్యాపకుల సమస్యల పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టీజీఎల్ఏ, జనరల్ సెక్రటరీ జైపాల్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మహేందర్, రాజేశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువకుడి మిస్సింగ్ కేసు నమోదు



**మల్యాల సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** ముత్యంపేట గ్రామం కొండగట్టుకు చెందిన బత్తిని మధు(26) సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం సమయంలో కరీంనగర్ లో ఉంటున్న బావ కార్తీక్ అనారోగ్యంతో ఉండగా అతని చూడడానికి వెళ్లి రాత్రి 8 గంటలైనా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల మరియు బంధువుల ఇంట్లో కూడా వెతకగా కనపడక పోయేసరికి తల్లి బత్తిని లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన
-‘420 హామీలు - 420 ఫెట్లు’ ఫ్లెక్సీతో ఆందోళన
- కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం
- బాకీలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్



**హుజూరాబాద్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :**
ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం..ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్?రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా “420 హామీలు ? 420 ఫెట్లు” అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం ×“కాంగ్రెస్ బాకీ కార్డు”×ను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. “వచ్చే నెల.. 100 రోజులు” అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్, గందె శ్రీనివాస్, రవీందర్ రావు, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, పోరెడ్డి శాంతన్ రెడ్డి, కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, అపరాజ ముత్యం రాజు, తల్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ములుగు పూర్ణచందర్, ఆర్.కే. రమేష్, బాబా షఫియొద్దీన్ (ఇమ్రాన్), సమ్మారావు బోర్నపల్లి, మెరుగు కొండల్ రెడ్డి, ఎం.డి. అంజదుల్లా ఖాన్, ఏడవెల్లి కొండల్ రెడ్డి, పోల్సాని రామారావు, సంగెం ఇలయ్య, ఎరుమల్ల సురేందర్ రెడ్డి, గుడూరి ప్రతాప్ రెడ్డి, తాటికొండ పుల్లాచారి, కట్కూరి మల్లారెడ్డి, మంతెన శ్రీనివాస్, పోరెడ్డి దయాకర్ రెడ్డి, దాసరి రమణారెడ్డి, అనుమండ్ల శ్యామ్‌సుందర్ రెడ్డి, బండి రమేష్, పాకాల లక్ష్మారెడ్డి, మండ సతీష్, పంజాల సదానందం, జైహింద్ రెడ్డి, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నిందితులను అరెస్ట్ చేయకుంటే ఆందోళన తప్పదు

## టీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్

**ఎడపల్లి, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలంలోని ఒడ్డాపల్లి గ్రామంలో మరణించిన ఎస్సీ కులానికి చెందిన ఏర్పుల నర్సమ్మ మాదిగపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని టీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మృతురాలి చిత్రపటానికి మాదిగ దండోరా నాయకులు, టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, ఆగస్ట్ 3వ తేదీన ఒడ్డాపల్లి గ్రామంలో నర్సమ్మ సొంత ఇంటి ముందర చెట్లు, పొదలను తొలగించేందుకు పని చేస్తుండగా ఎదురుగా ఇంట్లో అద్దెకు ఉంటున్న కుటుంబ సభ్యులు నర్సమ్మ మీదకు గొడువకు వచ్చి దాడి చేశారని ఆరోపించారు. దాంతో బాధితురాలి కోడలు సుమత ఎడపల్లి పోలీస్ స్టార్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం నర్సమ్మను జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా నివేదికలను పోలీస్ స్టేషన్ కు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ పోలీసులు దాడి చేసిన వారి పై ఎలాంటి ఛర్యలు తీసుకోకపోవడం తో దాడి చేసిన కుటుంబ సభ్యులు మళ్ళీ బెదిరించడం తో ఆందోళనకు గురి అయిన నర్సమ్మ ఆగస్టు 15వ తేదీన మరణించడం జరిగిందన్నారు. దాంతో బాధిత కుటుంబం దాడి చేసిన కుటుంబం ఇంటిముందు నిరసన తెలపడం జరిగిందని వివరించారు. ఈ మేరకు పోలీసు యంత్రానీగం వచ్చి బాధిత కుటుంబ సభ్యులను సముదాయించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గొడువ సద్దమణిగి నేటికి 17 రోజులు గడుస్తున్న వారిని ఇంత వరకు అరెస్ట్ చెయ్య లేదన్నారు. ఎడపల్లి మండలం లో జరుగుతున్న ఎస్సీ ఎస్టీ కేసులలో స్థానిక ఎస్సై నిర్లక్ష్యనీ వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి బాధిత కుటుంబంకు న్యాయం చేయాలని, అదే క్రమంలో పల్లెల్లో భూ వివాదాలలో జరిగే కుల వివక్ష దాడుల విషయనీ



లో పోలీసుల నిర్లక్ష్యనీ ఛాలా బాధకరం కావున జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ ౘ మానిటరింగ్ కమిటి రూపంలో పర్యవేక్షణ లేకపోవడం వల్లనే కుల వివక్ష బాధితులకు సరైన సమయం లో న్యాయం జరుగడం లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకునీ జిల్లా లో ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ ౘ మానిటరింగ్ కమిటి నీ క్షేత్ర స్తాయిలో పర్యవేక్షణ ఛేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా నాయకులు బుడ్డ పోశెట్టి, జంగం ఎల్లయ్య, సాయి ఛిరు, వసంత్, రాం కుమార్, శ్రుతీ, లక్ష్మన్, అభినయ్, పోశెట్టి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాజారం తండాలో ఇంద్రమ్మ ఇండ్లని పర్యవేక్షించిన ఎంపీడీవో శంకర్

**కథలాపూర్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని రాజారామ్ తండా గ్రామంలో బుధవారం రోజున ఎంపీడీవో శంకర్ మరియు గ్రామ సర్పంచ్ తిరుపతి నాయకు ప్రాథమిక పాఠశాల ని మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించడం జరిగింది. మరియు ఇంద్రమ్మ ఇల్లులను పర్యవేక్షించారు గ్రామంలోని ఎస్ఐఆర్ సర్వే గురించి బి ఎల్ వో లను తెలుసుకోవడం జరిగింది. ఎస్ ఐ ఆర్ సర్వేలో తప్పిదాలనుపర్యవేక్షించి అన్ని క్లియర్ చేయాలని తెలియజేయడం జరిగింది.

# జగిత్యాల-కరీంనగర్ రహదారి విస్తరణ ఎప్పుడు

## న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్..

**జగిత్యాల సెప్టెంబర్ 2 జనం సాక్షి:**



జగిత్యాల?కరీంనగర్ ప్రధాన రహదారి నేడు ప్రజలకు ప్రయాణ మార్గం కంటే ప్రాణాలకు ముప్పుగా మారుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందాని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ...ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారనీ అన్నారు. ఎన్నో కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయి కన్నీరు పెడుతున్నాయని, మరెందరో తీవ్ర గాయాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారు పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత పరామర్శించడం, ప్రకటనలు చేయడం, హామీలు ఇవ్వడం వల్ల పోయిన ప్రాణాలు తిరిగి రావని నాయకులకు హితబోధ చేశారు. జగిత్యాల?కరీంనగర్ రహదారి విస్తరణకు తక్షణమే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలనీ, పనులు ప్రారంభించే తేదీని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలనీ డిమాండ్ చేశారు.అంతేగాక భూసేకరణ, నిధులు, టెండర్లు తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలనీ, రహదారి విస్తరణ పూర్తయ్యే వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలి కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు శాస్త్రీయంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలనీ తెలిపారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో నిరసన

**బోధన్, సెప్టెంబర్ 2 ( జనంసాక్షి ) :**



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆధ్వర్యంలో బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. వేయి రోజుల ప్రజాపాలన లో అబద్ధపు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులకే ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఈ ప్రభుత్వ హయాంలో చేసిన పనులు ఏమీ లేవన్నారు. బోధన్ పట్టణంలో 3500 ఇండ్లను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం సిగ్గుచేటన్నారు. అయితే నిషేధిత జాబితాలో నుండి వాటిని తొలగించకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వీజీ గౌడ్, మాజీ జెడ్పీటీసీ గిర్దవర్ గంగారెడ్డి, బోధన్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్, సాలూర మండల అధ్యక్షులు గోగినేని నరసయ్య, కౌన్సిలర్లు ముషీర్ బాబా, గుమ్ముల అశోక్ రెడ్డి, మోబిన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ ధర్నా

## నాలుగు వందల ఇరవై పీట్ల ప్లెక్సీతో బారి ర్యాలీ

**గంగాధర సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందనీ బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు.చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్,బిఆర్ఎస్ నాయకులు కొత్త జైపాల్ రెడ్డి.వీర్ల వెంకటేశ్వర్ రావు, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో రూపొందించిన ప్లెక్సీతో విన్నూత్న నిరసన తెలుపుతూ బారి ర్యాలీగా మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని హనుమాన్ గుడి నుండి ఎక్స్ రోడ్డు అంబేద్కర్ చౌరస్తావరకు వెళ్ళి కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నా చేశారు.అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు.రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ నాయకులు కకార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక యాజమాన్య సంస్థ "ఆత్మ"వారి సౌజన్యంతో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం

**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతువేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యం తో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులను అవలంబించి కృత్రిమ ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని కోరారు.జీవామృతం, బీజామృతం, ఘనజీవామృతం,అగ్ని అస్త్రం వంటి కషాయాలను కెవికె నందు తయారు చేయడం జరుగుతుందని,ఈ విధానాలను రైతులు కె వి కె సందర్శించి తెలుసుకోగలరని కోరారు.పత్తి,వరి పంటలో ఎరువుల యాజమాన్యం,సమగ్ర కీటక యాజమాన్యం,జీవన ఎరువులు,జీవ నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు పురుగు మందుల పిచికారి సమయంలో శరీరాన్ని పురుగు మందు ఒంటి పై పడకుండా పూర్తిగా కప్పుకోవాలని కోరారు.కళ్ళకు అద్దాలు,చేతులకు ఆయిల్ రాసుకోవాలని కోరారు.హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు, హుజురాబాద్ జి.సునీత మాట్లాడుతూ వ్యవసాయంలో వచ్చినటువంటి అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వి బి జి రాంజీ పథకంలో పంట కుంటలు నిర్మించుకోవడానికి అవకాశం ఉందని,ఆరుతడి పంటలు సాగు చేస్తున్న రైతులు సంబంధిత ఎఫ్ ఎ ను కానీ ఏ ఈ ఓ ను కానీ సంప్రదించాలని కోరారు.నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నీటిని సంరక్షించుకొని భూగర్భ జలాలని పెంపొందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తం లో సబ్సిడీ అందిస్తున్నదని,ఇట్టి ఆయిల్పామ్ పంట సాగు చేసి అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు.రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.



వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, అలసందలు, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ యాప్ ఫార్మర్ రిజిస్ట్రీ కి అనుసంధానంలో పనిచేస్తుందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లు సాగు చేస్తున్న రైతులు తప్పకుండా సంబంధిత డీలర్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలని , సొంత విత్తనం వేసుకున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి నీ సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, సంపత్, సాయి కుమార్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

### 420 హామీల ఫ్లెక్సీతో హోరెత్తిన తెలంగాణ చౌక్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై గంగుల ఫైర్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 2, ( జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు.వారం రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అనేకం అమలుకు నోచుకోలేదని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం



బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం ప్రజల మధ్య ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరాదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నగరశాఖ అధ్యక్షుడు మీర్ సౌకత్ అలీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ముల్కనూర్ పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**చిగురుమామిడి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీమతి చింతల జయప్రద గారు ఒక ప్రకటనలో తెలిపారు.?భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు:అసిస్టెంట్ కుక్ -1 పోస్టు:-విద్యార్హతలు: ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి. -వయోపరిమితి:18నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.(ఎస్సీ /ఎస్టీ /బీసీ) అభ్యర్థులకు 5సంవత్సరాల వయోపరిమితి సడలింపు వర్తిస్తుంది)-వేతనం:నెలకు -6500/--వాచ్ ఉమెన్- 1 పోస్టు:?విద్యార్హతలు:10వ తరగతి (10బిష్ట అశ్రీజీబబ) ఉత్తీర్ణత సాధించి ఉండాలి.-వయోపరిమితి: 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.-వేతనం:నెలకు -8,710/-

**ముఖ్యమైన నిబంధనలు -దరఖాస్తు విధానం:**
ఈ పోస్టులకు కేవలం చిగురుమామిడి మండల పరిధిలోని స్థానిక మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.?అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన విద్యా అర్హత సర్టిఫికెట్లతో పాటు,ఆధార్ కార్డు,స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ లు జతచేసి సెప్టెంబర్ 03 2026 నుండి సెప్టెంబర్ 05,2026 సాయంత్రం 5గంటల లోపు చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.?మరిన్ని వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు.

# ఆధునిక జీవ సాంకేతిక శాస్త్రంలో నూతన ధోరణులపై జాతీయ సదస్సు

### ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 2 ( జనం సాక్షి)** ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న జీవ సాంకేతిక శాస్త్రం, జన్యు మార్పిడి సాంకేతికతలపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి ఆధ్వర్యంలో ఒకరోజు జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక జీవ సాంకేతిక శాస్త్రంలో నూతన ధోరణులు ? జన్యు మార్పిడి సాంకేతికతకు ప్రత్యేక సూచన" అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా జీవశాస్త్ర పరిశోధనలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జీవుల జన్యు నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం, అవసరమైన మార్పులను శాస్త్రీయంగా చేయడం, వ్యవసాయం, వైద్యం తదితర రంగాల్లో నూతన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో జన్యు మార్పిడి సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని సదస్సులో నిపుణులు వివరించారు. ముఖ్యంగా క్రిస్పర్ వంటి ఆధునిక జన్యు మార్పిడి విధానాలు భవిష్యత్ జీవశాస్త్ర పరిశోధనలకు అనేక కొత్త అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ సదస్సుకు పరిరక్షకుడిగా వ్యవహరించారు. అస్సాంలోని తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం, శాస్త్ర పాఠశాల, అణుజీవశాస్త్రం మరియు జీవ సాంకేతిక శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ జి. పొన్నం ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆధునిక జీవ సాంకేతిక శాస్త్ర అభివృద్ధి, జన్యు మార్పిడి సాంకేతికత ప్రాధాన్యత, దాని అనువర్తనాలు, భవిష్యత్ అవకాశాలపై ఆయన విపులంగా ప్రసంగించారు.




జన్యు మార్పిడి సాంకేతికత ద్వారా వ్యాధి నిరోధక పంటల అభివృద్ధి, అధిక దిగుబడినిచ్చే వంగడాల రూపకల్పన, పంటల్లో పోషక విలువ పెంపు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి ప్రయోజ నాలను సాధించవచ్చని ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ వివరించారు. వైద్య పరిశోధనలు, జన్యు సంబంధిత వ్యాధుల అధ్యయనం వంటి రంగాల్లోనూ ఈ సాంకేతికతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అయితే జన్యు మార్పిడి సాంకేతికతను బాధ్యతాయుతంగా, నైతిక విలువలను పాటిస్తూ వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కదరు సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉన్నత విద్యాసంస్థల్లో ఇలాంటి జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, నూతన ఆవిష్కరణల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం విద్యార్థులకు కల్పించడం సదస్సు ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నిర్వహణ కార్యదర్శులుగా డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ ఎం.డి. తాహెర్ హుస్సేన్, శ్రీమతి కె. కళాజ్యోతి, డాక్టర్ అండె బంగా తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, శ్రీమతి ఎ. స్వరూపారాణి తదితరులు సమన్వయంతో పనిచేశారు.జన్యు నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం నుంచి భవిష్యత్తును మార్చే నూతన ఆవిష్కరణల వరకు ఆధునిక జీవ సాంకేతిక శాస్త్రం కీలకంగా మారుతోందని ఈ జాతీయ సదస్సు చాటిచెప్పింది. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు దోహదపడింది.



## తనయుని జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు రత్నాపూర్ గ్రామంలో..

**రామగిరి జనం సాక్షి :** రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతు జక్కుల ఆశాలు పెద్ద కుమారుడు జక్కుల సతీష్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. కుమారుడి మృతితో తీవ్ర మనోవేదనకు గురైన కుటుంబ సభ్యులు, అతని జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకునేందుకు తమ పంట పొలంలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో సతీష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.బుధవారం సతీష్ సంవత్సరీకం సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌ను తలచుకుని కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. కుమారుడిపై తమకున్న ప్రేమ, అనుబంధానికి గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఉప సర్పంచ్ భార్గవు ప్రవళిక ప్రశాంత్, సందవేన కుమార్, బోగి సతీష్, మేకల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి : నకిలీ బీడీలు తయారు చేస్తున్న ముఠా

**కిషన్ నగర్ 2 సెప్టెంబర్ (జనంసాక్షి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో గల ఆర్టీ పటేల్ 43 బీడీ కంపెనీ బీడీలను ఎడపల్లికి చెందిన మాతా ట్రేడర్స్ నిర్వాహకులు శ్రీనివాస్ ముదిరాజ్ ఆత్మలా, అతని కుమారుడు సాయికుమార్ నకిలీ మిడిల్ తయారు చేస్తున్నట్లు, ఆర్టీ పటేల్ 43 బీడీ కంపెనీ యజమాని హర్ష్ పటేల్, తెలిపారు. వీరి కంపెనీకి చెందిన బీడీలను బ్రాండ్ పేరు ప్యాకెట్ ట్రేడ్ మార్కులను కాపీ చేసి నకిలీ బీడీలను ఒరిజినల్ గా విక్రయిస్తున్నారని కంపెనీ ఫిర్యాదుతో గత నెల 13న మహారాష్ట్ర లోనీ పులగావ్, ఆర్వీ లలో కేసు నమోదు అయిందని పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. తమ కంపెనీకి చెందిన 43 బీడీ, తాజ్ బీడీలను నకిలీ చేసి విక్రయించిన కేసులో అమరావతికి చెందిన ఇద్దరు నిందితులకు వార్ధా కోర్టు సెప్టెంబర్ 7 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని అమరావతి వాసులైన టేకాంచంద్ మంగళాని, గురుబక్ష్ మంగళాని బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా సెప్టెంబర్ 1న విచారణకు దర్యాప్తు అధికారి రాకపోవడంతో కోర్టు మధ్యంతరి పేర్లు ఇచ్చిందని తెలిపారు. ఇదే కేసుకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నిజాంబాద్ జిల్లా ఎడపల్లికి చెందిన వ్యక్తులు మాతా ట్రేడర్స్ నిర్వాహకులు శ్రీనివాస్ ముదిరాజ్ ఆత్మాల, అతని కుమారుడు సాయికుమార్, లు నకిలీ వీడియో తయారు చేస్తున్నట్లు ఫిర్యాదులో ఆరోపణలో ఉంది. వారిని అరెస్టు చేసేందుకు వార్ధ పోలీసులు ఎడపల్లికి వెళ్లగా సమాచారం తెలుసుకుని వారిద్దరూ పరారయ్యారని పోలీసులు తెలిపారు. కావున పోలీసులు తక్షణమే వారిని అరెస్టు చేసి మా బీడీ కంపెనీకి నష్టం




చేకూరుస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

**పెద్దకొడప్గల్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలో కొత్త చేయూత సామాజిక భద్రతా పింఛన్ల కోసం దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ తెలిపారు. తొలుత ఆగస్టు 31వ తేదీ వరకు గడువు ఉండగా, ప్రభుత్వం మరోసారి పొడిగించిందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వైయస్సార్ వర్ధంతి



**చొప్పదండి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి నీ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు.
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, ఆఅఅ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి,కౌన్సిలర్స్ కొట్టే సునిత -అశోక్, ముద్దం రాజేశ్వరి -తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష -శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు,గన్ను శ్రీనివాస్ రెడ్డి, పెద్దెల్లి సురేష్, చొక్కాల తిరుపతి, లింగాల ఆనంద్ నాయకులు ఎన్నం మనోహర్, గుర్రం రమేష్ గౌడ్, తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వొళ్ళాల కృష్ణహరీ, మునీగాల సుధాకర్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మునిగాల చందు, సింగిల్ విండో డైరెక్టర్స్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దివంగత మహానేత పేదల పెన్నిధి రైతు పక్షపాతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.



దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## మాజీ సీఎం వైఎస్ఆర్‌కు ఘన నివాళి

**రామడుగు(జనంసాక్షి):**
దివంగత మాజీ సీఎం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకష్టాలను తెలుసుకునేందుకు పాదయాత్రగా పల్లెబాట పట్టి, ప్రజల జీవితాలను దగ్గరగా చూసిన నాయకుడు రాజశేఖర్ రెడ్డిఅనికొనియాడారు. అధికారాన్ని ప్రజాసేవకు ఒకసాధనంగా మలిచి,పేదలు రైతులు బడుగు బలహీనవర్గాల జీవితాల్లో భరోసా నింపిన ప్రజానాయకుడు మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సుపరిపాలన,అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు కోట్లాది ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు.ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, సామాజిక భద్రతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ప్రజా సంక్షేమ పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి, పంజాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు గుంటి ఓం ప్రకాష్, గుమ్మడి మల్లేశం, మొయిజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, నాయకులు నరేందర్ రెడ్డి, అరుణ్ కుమార్,నరసింగం, లచ్చయ్య, అజయ్, అశోక్ ,రవి,భువన్ గౌడ్, మధు, శేఖర్ బిట్టు,స్వామి, మాణిక్యం,లక్ష్మణ్, బాపురాజు,పవన్, మల్లేశం,శంకర్, విష్ణు,అంజయ్య, శ్రీను, వేణు,సంజయ్, వెంకటేష్, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, ప్రజా ప్రతినిధులు,నాయకులు రైతులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి, దివంగత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొద్దిసేపు మౌనం పాటించారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ 17వ వర్ధంతి (సెప్టెంబర్ 2, 2026) సందర్భంగా మండల కేంద్రములో సోనియా గాంధీ గుడి ఆవరణలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్లుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

**మల్యాల జనంసాక్షి**



వీణవంక మండలం లోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించి గ్రామస్తులకు స్వీట్లు పంచినారు.



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా 8వ కాలనీ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ‘ఆపరేషన్ చబుత్రా’..

- **అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ అసాంఘిక..**
- **చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని వదలం..**
- **వన్‌టౌన్, రామగుండం సర్కిల్ పోలీసుల సంయుక్త తనిఖీలు..**
- **గంజాయి స్పాట్లు, బెల్ట్‌షాపులు, అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలపై నిఘా..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1టౌన్, ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ‘ఆపరేషన్ చబుత్రా’ నిర్వహించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది బైక్‌లపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు,వీధులు,రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న యువకులను, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో 30 మంది యువకులను,వారి ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వారిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి,కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్,నైట్ చెకింగ్ నిర్వహించినట్లు ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు,రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.గంజాయి వినియోగం లేదా విక్రయానికి అవకాశం ఉన్న ప్రాంతాలు,బెల్ట్‌షాపులు,ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో కొంతమందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు,రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. యువత అవసరం లేకున్నా అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ లేదా గుంపులుగా తిరుగుతూ కనిపిస్తే వారిని అదుపులోకి తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి,రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు.యువత చెడు మార్గాలకు వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఏసీపీ సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి వేళల్లో బయట తిరగడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.‘ఆపరేషన్ చబుత్రా’లో పట్టుబడిన వారి వాహనాలను స్వాధీనం చేసుకుని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఏసీపీ తెలిపారు.ఆపరేషన్ చబుత్రాలో సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, సంధ్య, వెంకటస్వామి పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు హామీల వర్షం

## అధికారంలోకి వచ్చాక ప్రజలకు కన్నీళ్ల వరద

## బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 జనంసాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన తెలంగాణ ప్రజలకు చీకటి రోజులుగా మిగిలిపోయిందని అన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క హామీని ఒక్కొక్కటిగా పక్కన పెడుతూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.వైద్య రంగంలో కూడా ప్రజలకు సరైన భరోసా లేకుండా పోయిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలు, సిబ్బంది, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. సాగునీటి విషయంలో ఇందూరు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని దినేష్ పటేల్ కులాచారి అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత జిల్లా అని తెలిసినా రైతులకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధి, పెండింగ్ పనులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు."ఇందూరుపై సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకింత కక్ష?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇందూరు విషయంలో మాత్రం ఎందుకు వివక్ష చూపుతోందని నిలదీశారు.నిజామాబాద్ జిల్లాకు ఎంతోకాలంగా ఉన్న ఎయిర్‌పోర్ట్ డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఇందూరు ఎయిర్‌పోర్ట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్ట్ వస్తే నిజామాబాద్ జిల్లాలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నా ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు.ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సమయం లేకపోయినా.. ఇటుక బట్టీలు, ఇసుక, మొరం కుప్పల విషయంలో మాత్రం ఆసక్తి చూపుతున్నారనే విమర్శలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయని దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ముందుగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.రైతు భరోసా, రుణమాఫీ, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఇచ్చిన హామీలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారంలో గొప్పలు చెప్పుకోవడం మానేసి.. 1000 రోజుల్లో ప్రజలకు ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ చేశారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, హామీలను నమ్మి ఓటేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై బీజేపీ మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తుందని, ఇందూరు అభివృద్ధి కోసం బీజేపీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని దినేష్ పటేల్ కులాచారి స్పష్టం చేశారు."1000 రోజుల పాలనకు సంబరాలు కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానాలు చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.. ప్రజల తీర్పు తప్పదు."ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గోల్ల లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, బొబ్బిలి వేణు గోపాల్, చింత శ్రీనివాస్ రెడ్డి, ఓం సింగ్ నాయక్, పురుషోత్తం, అమంద్ విజయ్ కృష్ణ, నాయిడి రాజన్న, శంకర్ రెడ్డి, ఆనంద్, అన్నం గోపి, పడాల భూపతి, మారెడ్డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### 7వ వార్డులో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ 7వ వార్డు పరిధిలో న్యాతరి శ్యామ్ ఇంటి నుండి మచ్చదీపక్ ఇంటి వరకు,నూతన విద్యుత్ స్తంభాలు (పోల్స్) వేయించి, వాటికి సర్వీస్ వైర్లు బిగించారు. వీధి దీపాలు (స్ట్రీట్ లైట్ లు ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆశీస్సులతో, 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆ వార్డులోని ప్రజల చిరకాల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



### అనాధ వృద్ధున్ని ఆదరించి ఆశ్రమంలో చేర్పించిన కౌన్సిలర్

సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు లో అనాధ వృద్ధున్ని ఆదరించి ఆశ్రమంలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు మూడవ వార్డు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్లు కందునూరి సమత కుమార్ చింతల రాజు.జంగ రాజయ్య అనే వృద్ధుని బుధవారం వృద్ధాశ్రమంలో చేర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రయం లేని వారిని చేరదీసి ఆశ్రయం కల్పించడం మహోన్నత సేవగా భావించాలని తెలిపారు.అనాధలుగా నిరా శ్రయలుగా ఉంటున్న వారిని అనాధ ఆశ్రమాలలో చేర్పించి సేవా భావాన్ని చాటి చెప్పాలని సూచించారు.



### నీరుకుల్ల గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ ఓటర్ల మిస్మ్యాచింగ్ ప్రక్రియ పూర్తి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) : మండలంలోని,నీరుకుల్ల గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మిస్మ్యాచింగ్‌కు సంబంధించిన ప్రక్రియను ఈరోజు పూర్తిగా నిర్వహించారు.మిస్మ్యాచింగ్‌కు సంబంధించిన ఓటర్ల నుంచి అవసరమైన ఆధారాలు, ప్రూఫ్‌లను సేకరించి,పూర్తి ప్రక్రియను తాసిల్దార్ బాసిరుద్దీన్, సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్,పంచాయతీ కార్యదర్శి సునీత సాగర్, జి పి ఓలు బి ఎల్ ఓ,ల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందని సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ తెలిపారు.దీంతో నీరుకుల్ల గ్రామపంచాయతీలో ఎస్ ఐ ఆర్,ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన అధికారులకు, గ్రామ ప్రజలకు సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



# అందుతే జుట్టు లేదంటే కాళ్లు పట్టే తీరు ప్రశాంత్ రెడ్డి

## టిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు మంతెన నవీన్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 జనం సాక్షి :** అందుతే జుట్టు లేదంటే కాళ్లు పట్టే తీరు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అని టిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మంతెన నవీన్ రెడ్డి అన్నారు.బుధవారం నిజామాబాద్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పాంచజన్య సంకల్ప సభ విజయవంతం చేసిన జిల్లా ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. పాంచజన్య సంకల్ప సభ లో మా నాయకురాలు కవితక్క తనకు జరిగిన అన్యాయాన్ని గురించి సభ లో నిజామాబాద్ మాజీ బిఆర్ఎస్ ఏమ్మెల్యే లు చేసిన అవినీతిని వారు తనకు చేసిన మోసాన్ని ఎండగట్టడంతో బిఆర్ఎస్ ఏమ్మెల్యేలు పలుచోట్ల ప్రెస్ మీట్ లు నిర్వహించడం జరిగిందని అందుకు కౌంటర్ గా ప్రశాంత్ రెడ్డి మా నాయకురాలి గురించి మాట్లాడుతూ కొన్ని మాటలు మాట్లాడడం జరిగింది.ఈ రోజు ప్రశాంత్ రెడ్డికి ఈ ప్రెస్ మీట్ ద్వారా చెప్పేది ఒక్కటే మొదటి సారి ఎలక్షన్ లో గెలిచాక మా కవితక్క దగ్గరకి వచ్చి అక్క మీరు మాకోసం చాలా కష్టపడ్డారు అని, నివు, ఆర్మూర్ జీవన్ రెడ్డి లు కళ్ళు మొక్కిన మాట నిజం కదా? నీ తీరు అందితే కాళ్ళు లేకుంటే జుట్టు పట్టే రకం,ఈ రోజు నువు బాల్కొండ లో ఏమి అవినీతి చేస్తున్నావో ప్రజలకు తెల్వది అనుకుంటున్నావ్ బట్టపూర్ క్వారీ లో ఎన్ని అక్రమాలు చేస్తున్నావో నీ అవినీతి చిట్టా అంత ఉంది, అమాయక యువకుల మీద కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేసిన చరిత్ర నిధి,నివు మంత్రి గా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించావో ప్రజలందరికీ తెలుసు, నీ పతనం మొన్ననే అయిపోతుండే ఏదో లక్కీగా గెలిచి బయట పడ్డావ్ ఇంకోసారి మా నాయకూరాలి మీద మీరు కానీ మీ అనుచరులు కానీ అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నా అన్నారు.జిల్లా నాయకులు దొంత ప్రవీణ్ బోధన్ మాజీ ఏమ్మెల్యే షకీల్ తీరును ఎండగడుతూ కవిత అక్క తో బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు అక్కతో సన్నిహితంగా ఉండి పనులు చేసుకున్న నీకు గతం మర్చిపోయావా షకీల్ అన్నారు. ఇప్పటికైనా మా నాయకురాలి మీద మాట్లాడటం బంద్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న బాధల మీద మీ దృష్టి పెట్టండి అన్నారు.జిల్లా నాయకురాలు విజయ లక్ష్మి బీజేపీ ఎంపీ అరవింద్ కి వారి అనుచరులకు కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి చేయడం చేతాగని ఎంపీ ఎవరన్న ఉన్నారు అంటే అది ధర్మపురి అరవింద్ అన్నారు. ఎన్ని ఏండ్లు గడుస్తున్నా మాధవనగర్ బ్రిడ్జి పూర్తి చేయడానికి నీకు చేతన అయితలేదు. నిజామాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడితే ఈ రోజు నీ అనుచరులతోప్రెస్ మీట్ మాట్లాడిస్తున్నావు అభివృద్ధి చేతాగాదని ఈ రోజు మహిళా నాయకురాలు తో పెట్టించిన ప్రెస్ మీట్ తేట తెల్లం అయిపోయింది. జిల్లా నాయకులు నిజామాబాద్ రూరల్ నాయకులు నరేష్ మాట్లాడుతూ మా నాయకురాలు జిల్లా కు పార్టీ స్థాపించి మొదటీ సారి గా విచ్చేసినందుకే మా నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కి దడ పుట్టింది. అయన ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం అవుతలేదు అయ్యా బాజిరెడ్డి మా కవితక్క మీరు ఏమీ అభివృద్ధి చేశారో ఎండగట్టింది దానికే మీరు ఆగం అయిపోయి ప్రశాంత్ రెడ్డి చెప్పితే ప్రెస్ మీట్ పెట్టి ఏమి మాట్లాడాలో తెల్వక మాట్లాడుతున్నారు. షోకాజ్ నోటీస్ ఇచ్చారా? సస్పెండ్ లెటర్ ఇచ్చారా? తెలుసుకొని మాట్లాడండి అన్నారు.

# నిమ్మనపల్లి పల్లవి స్కూల్ లో ఘనంగా ఎస్జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి స్కూల్ సీబీఎస్ఈ ఆధ్వర్యంలో (ఎస్జీఎఫ్ఐ) పెద్దపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల ఆకర్షణీతమైన స్వాగతం నృత్య ప్రదర్శన, అందర్నీ ఆకట్టుకుంది, ఎంఈఓ ఖో, ఖో, క్రీడను ప్రారంభించారు. పోటీలా అనంతరం అండర్ 14, అండర్ 17 బాలికల విభాగాల్లో వివిధ గేమ్స్ మరియు, త్రో స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు, విజేతలుగా గెలిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా(డీవైఎస్వో): ఏ. సురేష్ ,ఎంఈవో సురేందర్ సీఐ: ప్రవీణ్ కుమార్,ఎస్ఐ నరేష్ ఎస్జీఎఫ్ఐ మండల కన్వీనర్ : సీహెచ్ శైలజ పీఈటీఏ ప్రెసిడెంట్: డాక్టర్ వి.సురేందర్ ,జెడ్పీహెచ్ఎస్ అప్పన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం:శ్రీ



పురుషోత్తం,పల్లవి స్కూల్ సీబీఎస్ఈ ప్రిన్సిపాల్: జరీనా పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్: వాణిలి పల్లవి స్కూల్ పీఈటీఅనిల్ పాల్గొన్నారు.

కార్యక్రమ విశేషాలు:ఘనంగా ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలు ముఖ్య అతిథుల స్వాగతం, జెండా ఆవిష్కరణ మరియు దీపప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం విద్యార్థినుల ఆకర్షణీయమైన స్వాగత నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఎంఈవో సురేందర్ గారు లాంఛనంగా 'ఖో–ఖో' ఆటను ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు.

ముగింపు అండ్ బహుమతి ప్రదానోత్సవం:పోటీల అనంతరం అండర్–14 మరియు అండర్–17 బాలికల విభాగాల్లో వివిధ గేమ్స్ మరియు త్రోస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు, రన్నరప్‌లకు పల్లవి స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు.





# తొర్రి కొండ - పట్టు వదలని విక్రమార్కుడు!!

- ◆ వార్డు సమస్య తన సమస్యగా భావిస్తాడు!!
- ◆ తొమ్మిదవ వార్డులో విద్యుత్ వెలుగులు. 9వ వార్డులో కరెంటు పోల్స్ నిర్మాణం
- ◆ వోల్టేజి సమస్యకు చెక్!!
- ◆ ప్రజలకు అందుబాటులో కౌన్సిలర్ ప్రభాకర్!!

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
9వ వార్డు కౌన్సిలర్ తొర్రి కొండ ప్రభాకర్ పట్టు వదలని విక్రమార్కుడు.వార్డు సమస్యను తన,సమస్యగా భావించి చిన్న పని అయినా, ఎద్ద పని అయినా,చొరవ తీసుకొని వెనువెంటనే పరిష్కారం చేసే రాజకీయ నేత. గత కొంతకాలంగా తొమ్మిదవ వార్డు ప్రజలు వోల్టేజి సమస్యతో సతమతమవుతున్నారు.ఆ వార్డులో వోల్టేజి సమస్య లేకుండా విద్యుత్ వెలుగులతో నింపేందుకు కంకణం కట్టుకొని,గత



మూడు రోజులుగా నూతనంగా వార్డులో కరెంట్ పోల్స్ నిర్మాణం చేయిస్తూ, దగ్గరుండి మరి పనులను పర్యవేక్షిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకునిగా ప్రభాకర్కు గుర్తింపు ఉంది.వార్డు ప్రజలు ఏ సమయంలో ఫోన్ చేసిన స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగా గుర్తింపు ఉంది.తొమ్మిదవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని,ఆదర్శ వార్డుగా తొమ్మిదవ వార్డుకు గుర్తింపు తీసుకువస్తానని ప్రభాకర్ పట్టు వదలని విక్రమార్కునిల నిబద్ధతతో పనిచేస్తున్నాడనడంలో అతిశయోక్తి లేదు.వార్డ్ కౌన్సిలర్, తొ రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, సహాయ సహకారాలతో వార్డును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లి, గడపగడపకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తానని స్పష్టం చేశారు.



# పెద్దపల్లి నుంచి గోదావరిఖని వెళ్లే ఆర్టీసీ బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలి

**కమాన్‌పూర్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు వెళ్లే టీజీఎస్ఆర్టీసీ బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి–నారాయణ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పెంచికల్‌పేట్ గ్రామం నుంచి ప్రతిరోజూ అనేక మంది ప్రజలు పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు, మహిళలు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం గ్రామం మీదుగా సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అందువల్ల పెద్దపల్లి నుంచి గోదావరిఖనికి వెళ్లే బస్సును పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడిపిస్తూ, గ్రామ ప్రజలకు అనుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను సర్పంచ్ పల్లె మాధవి–నారాయణ కోరారు. గ్రామ ప్రజల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి త్వరగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ సైనికుడు వేయికండ్ల నరేందర్

**- కెసిఆర్ అంటే ప్రాణం,పార్టీ వీరాభిమాని**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
అతనొక,బి,ఆ ర్ యస్ పార్టీ,సైనికుడు, కెసిఆర్ అంటే తెలంగాణ రాష్ట్రం అంటే ప్రాణం. పార్టీ ఆవిర్భావం నుండి సైనికుని వలె పనిచేస్తూ పార్టీ వీరాభిమానిగా



మారాడు.ఎక్కడ మీటింగు ఉంటే అక్కడ ప్రత్యక్షం అవుతాడు. అతనే వేయికండ్ల నరేందర్. మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన వెయి కండ్ల నరేందర్ అంటే తెలియని వారు ఎవరూ లేరు. నికార్సైన కార్యకర్తల్లో నరేందర్ ఒకరు. ఇలాంటి కార్యకర్తలు పార్టీలో ఉండడం చాలా అరుదు. పార్టీ నే నమ్ముకుని, పార్టీ సిద్ధాంతాల కోసం బ్రతకడం ఆయనకే చెల్లుతుంది. బుధవారం పెద్దపల్లిలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి హాజరై తన గళం వినిపించాడు.

# 1000 రోజుల ప్రజా పాలన..

**- 'ఖని' ప్రయాణికులకు మిఠాయిల పంపిణీ..**
**- రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ స్థానిక



గోదావరిఖని బస్టాండ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్‌లోని బస్సులో ప్రయాణికులతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆప్యాయంగా సంభాషించి,వారి సమస్యలు,ప్రయాణ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రయాణికులకు స్వయంగా మిఠాయిలు తినిపించి ప్రజా పాలన 1000 రోజుల వేడుకల్లో వారిని భాగస్వాములను చేశారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణికులు ప్రశంసించారు.ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఆర్థికంగా భరోసా కల్పిస్తోందని వారు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌తో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

## -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

## -హామీల అమలు వైఫల్యంపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ ఆందోళన

**పెద్దపల్లి,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఇందులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో దాసరి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు.ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ ఎండగట్టేలా 420 అడుగుల పొడవైన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,ఆరు గ్యారంటీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల వెలుగులోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలను మరింత చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత గులాబీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం ఇంకా అమలు చేయాల్సిన పథకాలు,ప్రజలకు చెల్లించాల్సిన



బాకీల వివరాలన్నీ స్పష్టంగా ఉండేలా రూపొందించిన బాకీ కార్డులను ప్రతి ఇంటా పంపిణీ చేయాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు పార్టీ కార్యక్రమాలన్నింటినీ ఎంతో సమన్వయంతో,పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని,నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు సాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసే బలమైన ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని ఆయన తేల్చిచెప్పారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్,మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, సుల్తా నాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు,వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో అమృత్ విధ్వంసం!!

- రోడ్లు పైప్ లైన్లు ధ్వంసంతో భారీ ఆస్తి నష్టం!
- ఇస్టా రాజ్యాంగ పైప్ లైన్ నిర్మాణం.తూ, తూ మంత్రంగా డ్యామేజీ పనులు.!
- పట్టించుకోని అధికారులు!!
- ప్రజలకు తప్పని తిప్పలు!!
- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న వైనం!!
- పర్యవేక్షణ లేని సంబంధిత అధికారులు!!





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** వాడు పోతే వీడు వీడు పోతే వాడు అన్న చందంగా తయారైంది సుల్తానాబాద్ మున్సిపల్.గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి మంచినీటి కనెక్షన్ ఇస్తామని చెప్పి రోడ్లన్నీ తవ్వి నూతన పైప్ లైన్ నిర్మాణం చేసినా,కానీ ప్రజల త్రాగునీటి సమస్య తీరలేదు.మిషన్ భగీరథ కాంట్రాక్టర్ తూ తూ మంత్రంగా పనులు నాసిరకంగా ఇష్టా రాజ్యాంగ నిర్వహించి చేతులు దులుపుకున్నారు.తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం మళ్లీ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఇంటింటికి త్రాగు నీటిని అందిస్తామని అమృత్ పైప్ లైన్ పేరుతో తిరిగి సిసి రోడ్లను ఇస్టా రాజ్యంగా త్రవ్వి రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గత కొంతకాలంగా అమృత్ పైప్ లైన్ పేరుతో రోడ్లన్నీ జెసిబి లతో రోడ్లు త్రవ్వడంతో మంచినీటి పైపులైన్లు ధ్వంసం కావడంతో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ఇంత విధ్వంసం నష్టం జరిగిన పట్టించుకున్న అధికారే లేకుండా పోయాడన్న విమర్శలున్నాయి.ధ్వంసం అయినా రోడ్లు పైపులైన్లు సదరు కాంట్రాక్టర్ నిర్మాణం చేయాల్సి ఉన్నా, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో త్రాగునీటికి, ఇబ్బందులు ఏర్పడడం ప్రజల రవాణా సౌకర్యం కుంటుపడడం జరుగుతుంది.సదరు పైపులైన్ నిర్మాణంపై పర్యవేక్షణ లోపం ఉండడంతో రోడ్డు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది.ఇప్పటికైనా అమృత్ పైపులైన్ నిర్మాణంలో ఏ లాంటి లోపాలు లేకుండా నిర్మాణం చేయాలని, ప్రజలకు ఇబ్బందులకు కలగకుండా, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.అమృత్ పైప్ లైన్ నిర్మాణం వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

# రామగుండం కార్పొరేషన్ ముట్టడించిన బీఆర్ఎస్..

**- హామీలు నెరవేర్చకపోతే నేలకు ముక్కు రాసి క్షమాపణ చెప్పాలి..**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**

గోదావరిఖని, జనంసాక్షి :
కాంగ్రెస్ ప్రభుత్వ మార్కు పాలనపై పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన 420 హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం రామగుండంలో 'సమర శంఖారావం' పేరిట భారీ నిరసన..ధర్నా నిర్వహించారు.రామగుండం కౌన్సిల్ కో-ఆర్డినేటర్ మేకల సమ్మయ్య యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు 420 హామీల ఫ్లెక్సీలతో నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వందల రోజులు గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. తెలంగాణ జాతి పిత కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్క పిల్లర్‌ను కూడా రిపేర్ చేయలేని చేతకాని స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేసినందుకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పి, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ప్రజల్లో చెరగని ముద్ర వైఎస్ఆర్ పాలన..

**- అన్ని వర్గాలను సంతోషపెట్టిన రాజశేఖరరెడ్డి..**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**

గోదావరిఖని, జనంసాక్షి :
దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ నాయకుడు మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి,పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగిందన్నారు.ఆయన పరిపాలనను ప్రతిపక్ష నాయకులు సైతం మెచ్చుకునే స్థాయిలో వైఎస్ఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుకునే అవకాశం కల్పించారని తెలిపారు. అలాగే జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ రైతుల పొలాలకు నీరు అందించేందుకు కృషి చేసిన రైతు పక్షపాతి వైఎస్ఆర్ అని కొనియాడారు.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన తీసుకున్న ప్రజా అనుకూల నిర్ణయాలు నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే వైఎస్ఆర్ పాలన లక్ష్యంగా ఉండేదని పేర్కొన్నారు.
రామగుండం పట్టణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక ఖాళీ స్థలాన్ని చూపించాలని నగర మేయర్ మహంకాళి స్వామిని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కోరారు.వైఎస్ఆర్ జ్ఞాపకార్థం రామగుండంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,




కార్పొరేటర్లు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష..

**- పెండింగ్ పునరుద్ధరణ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలి..**

**- చెన్ షెడ్లు, మరమ్మతులు, మరుగుదొడ్ల పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలి..**

**- అల్లూరు,యూపీహెచ్‌సీలో ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను పెంచాలి..**

**- లక్ష్మీపురం-వీర్లపల్లి రహదారి పనులను 3 నెలల్లో పూర్తి చేయాలి..**

**- రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పలు ప్రభుత్వ పాఠశాలలు, అల్లూరు యూపీహెచ్‌సీ, లక్ష్మీపురం-వీర్లపల్లి రహదారి పనులను పరిశీలించారు.రామగుండం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మార్కండేయ కాలనీ గోదావరిఖని ఉర్దూ మీడియం పాఠశాల, అడ్డగుంటపల్లి ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల, సంజయ్ నగర్ ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల, అల్లూరు ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ నరసింహపురం (న్యూ మారేడుపాక), వీర్లపల్లి ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల, చైతన్యపురి ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల, 46వ డివిజన్ శాంతినగర్ ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, పాఠశాల భవనాల పరిస్థితి, మరమ్మతు పనులు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.గోదావరిఖని ఉర్దూ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ తరగతి గదిని ప్రారంభించారు.పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పునరుద్ధరణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న కిచెన్ షెడ్లు, ఇతర మరమ్మతు పనులు, మరుగుదొడ్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నెల రోజుల్లోగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం రామగుండం మండలంలోని అల్లూరు యూపీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న ఓపీ సేవలు, వైద్యుల అందుబాటు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్ తదితర అంశాలను పరిశీలించారు.అల్లూరు యూపీహెచ్‌సీలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ చాలా తక్కువగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకొని స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు




అందించాలని, ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. వైద్యులు నిర్ణీత సమయానికి విధులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం లక్ష్మీపురం నుంచి వీర్లపల్లి వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను పరిశీలించారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వివరించారు. రహదారి పనుల పురోగతిని పరిశీలించిన పనులను వేగవంతం చేసి మూడు నెలల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, రహదారుల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, డిప్యూటీ ఇంజనీర్ మారుతి, ఏఈ నరేష్, యూపీహెచ్‌సీ డా.దివేన, ఆర్అండ్‌బీ ఏఈ జావిద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు పూర్తి అవాస్తవం..

## - భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు..- స్పష్టం చేసిన సింగరేణి యాజమాన్యం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్టు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని పేర్కొంది.బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది.తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు వెల్లడించింది.

నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు..

సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన,ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే..భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా,నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి, ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించడం జరిగింది. తొలుత జనవరి 15వ తేదీ వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22వ తేదీ వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది.అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు.ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో దానిని విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది.శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది.భూగర్భ గనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది.వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు,వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.



### సింగరేణి ఎగ్జిక్యూటివ్‌ల సమస్యలు 12లోపు పరిష్కరించాలి..

**- యాజమాన్యం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..**

**- సింగరేణికి అల్టిమేటం ఇచ్చిన సీఎంఓఏఐ..**

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి సీఎంఓఏఐ అధికారులు అల్టిమేటం ఇచ్చారు.సింగరేణి ఎగ్జిక్యూటివ్‌ల దీర్ఘకాలిక సమస్యలను 13.07.2026న యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 12లోగా సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని సీఎంఓఏఐ-సింగరేణి బ్రాంచ్ డిమాండ్ చేసింది.బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.యాజమాన్యం రెండు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సంస్థలో పారిశ్రామిక శాంతి, సుహృద్భావ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని సీఎంఓఏఐ-సింగరేణి తదుపరి ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసిందని తెలిపింది.సీఎంఓఏఐ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్ మాట్లాడారు.హామీ గడువు ముగియనున్న నేపథ్యంలో యాజమాన్యం తక్షణమే కింది అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఎగ్జిక్యూటివ్‌ల పే-అప్‌గ్రేడేషన్ ప్రతిపాదనకు అవసరమైన ఆమోదాలు వెంటనే పూర్తి చేసి,రానున్న బోర్డు సమావేశంలో ప్రవేశపెట్టాలన్నారు.పీఆర్‌పీ చెల్లింపులు 2022-23,2023-24,2024-25 సంవత్సరాలకు సంబంధించిన పీఆర్‌పీని అర్హులైన ఎగ్జిక్యూటివ్‌లకు విడుదల చేయాలని సూచించారు. సీఎంఓఏఐ-సింగరేణితో తక్షణమే స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేసి మిగిలిన సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం ఇచ్చిన హామీపై విశ్వాసంతోనే అసోసియేషన్ ఆందోళనలను వాయిదా వేసిందన్నారు.స్పష్టమైన చర్యలు లేకపోతే తదుపరి కార్యాచరణపై పునరాలోచించాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు.పరస్పర చర్చలు, అవగాహన, సానుకూల జోక్యంతో సమస్యలను పరిష్కరించి ఎగ్జిక్యూటివ్‌ల విశ్వాసాన్ని కాపాడాలని యాజమాన్యాన్ని వారు కోరారు.



### ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనకు 1000 రోజులు..

**- బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి..**

గోదావరిఖని, జనంసాక్షి :
ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనకు 1000 రోజులు గడిచాయని బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తెలిపారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 'దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు' లాగా మారిందని, 'చారాన కోడికి బారాన మసాలా'లాగా ప్రచారం ఎక్కువగా, ఆచరణ తక్కువగా ఉందని అన్నారు.'పేరు గొప్ప-ఊరు దిబ్బ' అన్నట్టుగా కాంగ్రెస్ పాలన ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం రక్షక పాలన కాకుండా రాక్షస పాలనగా మారిందని సంధ్యారాణి విమర్శించారు.వెయ్యి రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీల్లో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.పేదల ఇళ్లను కూల్చడం, దేవాలయాలను తొలగించడం, చెట్లను నరికి వేయడం వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజల ఆవేదనను పట్టించుకోవడం లేదని అన్నారు.మోడీ పాలన అంటే దేశ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు.మోడీ పథకం లేని ఇల్లు లేదని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా దేశ ప్రజలకు నిరంతరం ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు.




**ఆరు గ్యారంటీలపై బీజేపీ నేతల ప్రశ్నలు:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై తీవ్ర విమర్శలు చేశారు.మహాలక్ష్మి పథకంపై మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ ప్రచారాలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు గుండబోయిన భూమయ్య, సుల్వ లక్ష్మీ నరసయ్య, తడగొండ నరసయ్య, చిలుక భారతి,మచ్చ విశ్వాస్, బోడకుంటి సుభాష్,మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొని విజయాలు సాధించాలి

**- గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
శారదనగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ పరీక్షకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఏసీపీ ఎం.రమేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించగా, డాక్టర్ జి. సుబ్బారావు వ్యాఖ్యతగా వ్యవహరించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీబీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొని మంచి విజయాలను సాధించడానికి నిరంతరం కష్టపడి, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.చెడు అలవాట్లను దూరం ఉంచాలని,కళాశాలలో అధ్యాపకులు చెప్పిన వాటిని పాటించాలని,తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ కళాశాలలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరహరి ఐఏఎస్ జీవిత చరిత్రను విద్యార్థులకు బోధిస్తూ ఎంతగానో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు.ఆలయ ఫౌండేషన్ నిర్వహించే సేవ కార్యక్రమాలను వివరించి దాని ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అక్బరుద్దీన్ యూపీఎస్సీ పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలి,ఏ విధంగా విజయం సాధించాలి,ఏ విధంగా సమాజానికి సేవ చేయాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమం అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బీజేపీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు నర్సయ్యకు సన్మానం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
బీజేపీ లేబర్ సెల్ (కార్మిక శాఖ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తడగొండ నర్సయ్య ను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలుక భారతి, ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్,బిజెపి పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరితను కూడా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్‌గౌడ్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, సులువ పద్మ, కోడూరు రమేష్, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, అందే రాజ్‌కుమార్‌చారి, శీతకారి గంగరాజు, జక్కుల ప్రవీణ్-పద్మ, ఎల్తూరి సరిత-రాజయ్య,పాకాల నరసింహారెడ్డి, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్, బూడిద హర్ష, జక్కన బాలు, బుంగ మహేష్, జనగామ శివరాం, లింగాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.